
ఏప్రిల్ 2013
సంపుటి 6
సంచిక 12



ఎడిటర్ & పబ్లిషర్
**సందిరెడ్డి కొండలరావు**
కాకానిపాలెం, అద్దంకి.

Edited & Published and owned by
**S. Kondala Rao**
**Akhil Publications**
Kakanipalem, ADDANKI
Ph : 08593-223862
Cell : 98485 59566
e-mail : gundlakamma@yahoo.com
gundlakammas@gmail.com

and Printed at
**Saswitha Graphics**
Addanki


Layout & Design
**Real image**
Ongole
Mobile : 99485 17418

# గుండ్లకమ్మ

## సామాజిక రాజకీయ మాస పత్రిక

## విషయసూచిక



| | | |
|---|---|---|
| 1. | సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి వారి చరిత్ర | 2 |
| 2. | రాష్ట్రంలో రాజకీయ అనిశ్చితి | 8 |
| 3. | ఆదర్శవాది గొట్టిపాటి | 14 |
| 4. | గ్రామీణ పర్యాటకరంగం | 16 |
| 5. | జాయింట్ కలెక్టర్‌గా యాకూబ్ నాయక్ | 20 |
| 6. | జూట్ రైతులను ఆదుకోండి | 21 |
| 7. | రైతులకు రెండు కళ్ళు రైతునేస్తం - పశునేస్తం | 22 |
| 8. | భావ విప్లవానికి బాటలు వేసిన కవిరాజాశ్రమం | 27 |
| 9. | సినిమా కబుర్లు | 30 |
| 10. | పునర్విశంఖుస్థాపన | 32 |


www.gundlakamma.com

Owner, Published and edited by S. Kondala Rao published from Kakanipalem, Addanki - 523 201
and Printed at Saswitha Graphics, Opp. Rama Takies Street, Addanki. Editor S. Kondala Rao

# సింగరకొండ
# శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి చరిత్ర



ఆంధ్రదేశాన గల ప్రఖ్యాత పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా అద్దంకి మండలం శింగరకొండలో వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దివ్యక్షేత్రం విరాజిల్లుతున్నది. భక్తులపాలిట కొంగుబంగారంగా పిలిచిన పలికెడి దైవంగా మహర్షుల తపస్సు శక్తులతో స్వామియే స్వయంగా ఆవిర్భవించి క్షేత్ర మహిమలు కలిగిన దివ్యక్షేత్రం సింగరకొండ. కొండకోనలతో ప్రకృతి రమణీయతకు దర్పణం పడుతూ స్వామి వారి పాదచెంతన వున్న పవిత్ర భవనాశీ తటాకం చూసేవారికి చూడ ముచ్చట కలుగుతుంది.

ఈ దేవస్థానానికి సంబంధించిన చారిత్రక ఆధారాలు అంతగా లభించక పోయినప్పటికీ ఆలయ గరుడ స్తంభంపై క్రీ.శ. 1443 చెక్కబడిన శిలాశాసనం ను బట్టి ఈ ప్రాంతమంతయూ దేవరాయలనే ప్రభువు పరిపాలించినట్లు తెలుస్తుంది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి నెలవై ఉభయ దేవతా క్షేత్రమైన శింగరకొండ క్షేత్రంలో నరసింహుడే ప్రధాన దైవమని తెలుస్తున్నది. పేరు వినగానే నరసింహ క్షేత్రంగా భావన కలిగే ఈ క్షేత్రం శాసన, సాహిత్యాలలో ఎక్కడైనా సింహగిరి గా చెప్పబడిందో లేదో తెలియదు కానీ మొదట "సింగనకొండ" గా పిలువబడే ఈ క్షేత్రం కాలక్రమంలో "సింగరకొండ" గా మారి ఉండవచ్చు. ప్రధానంగా నరశింహ క్షేత్రమైనప్పటికీ కొన్ని శతాబ్దాలుగా నెలకొని భక్తుల అభీష్టాలను తీరుస్తున్న హనుమంతుడు కొలువుతీరి వున్న ఈ క్షేత్రం గొప్ప హనుమక్షేత్రంగా పేరుగాంచింది. ప్రజలలో సాటిలేని భక్తిని ఆధ్యాత్మిక ప్రవృత్తిని పెంపొందించే పవిత్రక్షేత్రంగా విరాజిల్లుతుంది.

ఆంధ్రదేశంలోనే దక్షిణ ముఖంగా వుండే ప్రసన్నాంజనేయ దేవస్థానం ఇది. దేవతలు, మానవులచే తనే కాకుండా స్వయంభువుగా యిచ్చట అవతరించి భక్తుల అభీష్టాలు నెరవేరుస్తూ, నిత్యాభిషిక్తుడై, నిత్య వేదపారాయణాదులతో త్రికాలార్చన విశేషంగా అందుకుంటూ కొలువై ఉన్న స్వామి. ఆ అర్చనలు

**1) మూల వరుల అభిషేకం**


**2) మాధ్యాహ్నిక మహానైవేద్య పంచహారతులు**

**3) ప్రదోషకాలార్చన.**

చతుర్వేద మహాభారత, రామాయణ భాగవతాదులతో, నిత్యపరాకులతో, ఆధ్యాత్మిక భగవత్సంకీర్తనలతో ప్రసన్నాంజనేయ సన్నిధిలలో సంవత్సరానికి వేల సంఖ్యలో వివాహాదులు, నిత్యనాగవల్లీ దళార్చనలతో పొంగలి (పాయసాన్నం) గుడాన్నంతో స్వామి వారి సేవా కైకంర్యాలు జరుగుతూ, నిత్య కళ్యాణంగా విరాజిల్లుతూ ఆ ప్రసన్నాంజనేయ స్వామి ప్రసన్న వీక్షణాలతో భక్తులు తృప్తి చెందుచున్నారు.


ఒకసారి స్వామివారిని సేవించిన భక్తుడు ఆ చల్లని కరుణా కటాక్షవీక్షణలకు పునఃదర్శన భాగ్యము కొరకు వచ్చుచూ ఈ క్షేత్రము గురించి పెద్దల వల్ల పరంపరగా తెలిసికొన్న కొన్ని విషయములను తెలుసుకుందాము.

1896 వ సంవత్సరంలో అప్పుడు శింగరకొండ మీద ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం కొండ మీద కొలువై మెట్ల మార్గంలో శనివారం శ్రీ స్వామి వారికి భక్తులచే పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రాచీన కాలంనుండి ఈ నృసింహ స్వామిని వేంచేసి వుండుట విశేషముగా ఉత్తర, తూర్పు ద్వారములతో శ్రీ లక్ష్మీ అమ్మవారికి వామ భాగంలో నుండి ఆ నృసింహ స్వామిని దర్శించి, స్వామి వారికి కృపా కటాక్షాలను పొంది, శ్రీ అగస్త్యమహాముని సమీపంలో గుండికా నదిలో స్నానమాచరించి ఆ నదీ తీరంలో ఉన్న ఈశ్వరుని దర్శించి గుహ మార్గంలో సింగరాద్రి లో తపస్సు చేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం పొందినట్లు తెలుస్తూన్నది. ఈ దేవస్థాన నిర్వహణకోసం మాన్యాలు అద్దంకి రెడ్డిరాజులు, చోళరాజులు శ్రీ కృష్ణదేవరాయలు మొదలగు వారు వారి పరిపాలనలో యిచ్చినట్లు శిలాశాసనాల ద్వారా తెలిస్తున్నది. వైష్ణవ క్షేత్రానికి వుండవలసిన ఆళ్వార్లు, (అష్టసంఖ్యలు) బలిపీఠాలతో కూడిన దివ్యక్షేత్ర పాలకుడిగా ఉండి ఈ క్షేత్రంలో అప్పటికే ఉన్న ధ్వజస్తంభం శిధిలమై ఉన్నది. ఆ సమయంలో ఈ ప్రాంత ప్రజలు, భక్తులు ఆంధ్రదేశంలోనే లక్ష్మీనరసింహ ఉపాసాపరులు, వేద శాస్త్ర ఆగమ విద్వాంసులు, గృహ ప్రాంగణంలో శ్రీ నృసింహ స్వామిని ప్రతిష్టించుకొని నిత్యదేవతార్చన చేసే మహనీయులు శ్రీ మద్దంకి తాతాచార్యులు (తక్కెళ్ళపాడు) అయ్యంగారిగా ప్రసిద్దినొందిన, వీరి ప్రియమైన నృసింహునకు పునఃధ్వజదండ ప్రతిష్ఠాముహూర్తం నిర్ణయించి ఆ యంత్ర రజత, సువర్ణ యంత్రాలకు నృసింహ మూల మంత్రంతో అక్షరలక్షల జపమొనర్చి ధారాదత్తం చేసి వీరి ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రతిష్ఠ శుభముహూర్త సమయంలో అప్పటికి కొండ ఉత్తర భాగంలో నాగజెముడు గుట్టలతో, పిచ్చి ముళ్ళ చెట్లతో నిండిన చిట్టడవి మధ్యలో ఒక మహాపురుషుడు, సింధూర వర్ణంతో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి హారతి ఇస్తున్నపుడు కొండపై నున్న భక్తులు ధ్వజదండ ప్రతిష్ఠా కార్యక్రమంలో నిమగ్నమై, కొంతమంది ఆ దృశ్యాన్ని చూసి వడివడిగా పరుగెత్తి వచ్చి చూడగా మహాపురుషుడు అంతర్ధానమయ్యాడు.




ఎదురుగా అంజలి రూపంలో ప్రసన్నాంజనేయ స్వామి చూసి తన్మయత్వం పొంది ఈ విషయాన్ని నలుదిశలా వ్యాపింపచేశారు.

సింగరకొండ దిగువ భాగంలో ఆంజనేయస్వామి వెలిసినట్లుగా తెలుసుకొని భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి ఆ దివ్యమూర్తిని దర్శించి పునీతులయ్యారు. ఒక దివ్య ముహూర్త శుభసమయంలో శ్రీ లక్ష్మీ



1930 ప్రాంతంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానం



1960 ప్రాంతంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానం



నరసింహ క్షేత్రంలో రామభక్తుడైన ఆంజనేయస్వామి ఈ విధంగా అవతరించి భక్తుల పాలిట కల్పవృక్షమై వారి, వారి కోర్కెలు నెరవేరుస్తూ దర్శించినవారికి చల్లని చూపులతో అనుగ్రహిస్తూ ఉండగా సమీప గ్రామస్థురాలైన ఆదెమ్మ అనే భక్తురాలు శ్రీ స్వామి వారిని దర్శించి పుట్టుకతో చూపులేని వారి మనువడిని అచ్చటికి తీసుకొని వచ్చి శ్రీ స్వామి వారి వద్ద ప్రతి నిత్యం ప్రదక్షిణ చేయించి స్వామి వారి సన్నిధిలో 11 సంవత్సరాలు ఉన్న తరువాత ఆ పిల్లవానికి చూపు రాగా మొట్టమొదటగా అచ్చట ఆమె ఒక సత్రం కట్టించినట్లు తెలుస్తున్నది.

ఈ పదకొండు సంవత్సరాల కాలంలో పరిసర ప్రాంతం లోని కలవకూరు, గోపాలపురం, చక్రాయపాలెం, శింగరకొండపాలెం, అద్దంకి, కంభంపాడు, బొమ్మనంపాడు, వెంపరాల గ్రామములలోని భక్తులు స్వామి వారిని సేవించిన భక్తులకు దాహం తీరుస్తూ, పశువుల కాపరులకు పెద్ద పెద్ద బానలతో నీరు నిల్వ చేసి మంచినీటి వసతి కల్పించారు. శ్రీ స్వామి వారు వెలసిన నాటి నుండి నిత్యం క్రమం తప్పకుండా స్థల శుద్ధి ఆవుపేడతో కళ్ళాపి చల్లి చక్కని ముగ్గులు వేసేదని పరిసరములను పరిశుభ్రంగా ఉంచేదని తెలుస్తుంది. ఆ రోజులలో పరిసర ప్రాంతాలకు కూడలి అయిన శ్రీ స్వామి వద్ద చుట్టు ప్రక్కల గ్రామాలలో చోరులు తాము దొంగిలించిన వస్తువుల భాగపంపిణీ చేసుకునే వారని, వారిలో భేదాభిప్రాయములు వచ్చినప్పుడు ఈమెను తీర్పు అడిగేవారని ఆమె వారికి ఈ పాపపు పనులు మానుకొని సక్రమ మార్గంలో ఉండమని చెప్పేదని ఒక చోరుడు మనస్సు మార్చుకొని తన వద్ద ఉన్న ద్రవ్యంతో పరిసర ప్రాంతములన్ని శుభ్రం చేసి జ్ఞానం పొంది స్వామి వారి భక్తునిగా శేష జీవితాన్ని అక్కడే గడిపేవాడని ఈ భక్తురాలి సలహా మీద ఒక బావి త్రవ్వించి, బాటసారులకు, భక్తులకు మంచినీరు లభ్యమయ్యేట్టు చేసినాడు. ఇప్పటికీ చిన్నబావిగా పేరు పొందిన కొండ దిగువ భాగాన గల మొట్టమొదటి బావి ఇదే. కాల క్రమంలో స్వామి వారి ఈశాన్య భాగంలో ఒక బావి ప్రకార మండపమునకు ఈశాన్య భాగంలో మరి ఒక్క బావి, స్వామి వారికి ఉత్తర భాగాన ప్రస్తుతం భవనాశిచెరువుతో ఉన్న రెండు బావులు భక్తుల సహాయంతో త్రవ్వించారు.

(1896) నుండి స్వామి వెలసిన నాటి నుండి విశేషంగా శని, మంగళ, ఆదివారాలలో భక్తులే స్వయంగా స్వామి వారిని తాకి అభిషేక, ఆకుపూజలు జరుపుకొనేవారు. దీర్ఘ రోగులు, సంతానార్థులు, భూతపిశాచ (దయ్యం) భయపీడితులు స్వామి వారి వద్ద మండల దీక్ష (40 రోజులు) తో ప్రతినిత్యం భవనాశి తటాకంలో స్నానమాచరించి ఒక్కపూట భోజన నియమాదులతో ప్రదక్షిణ చేసి దీక్ష పూర్తి చేసికొని పూజచేయించుకొని విముక్తులై సంతోషంగా వెళ్ళేవారు. 1896 వ సంవత్సరం నుండి 1916 సంవత్సరం వరకు స్వామి వారికి ఏ విధమైన ఆచ్ఛాదన లేదు. 1916న అప్పటి



2000 సంవత్సరమునకు ముందు
శ్రీ లక్ష్మినృశింహస్వామి వారి దేవస్థానము.

బ్రిటీష్ వారి హయాంలో ఇచ్చట పూర్వం నుండి భవనాశి అనే నది ఉండేదని పరిసర పర్వత ప్రాంతమందలి వర్షపునీరు సమీపాన గల గుండికా నదిలోనికి నీరు వృధాగా పోతున్నదని పరిశీలించి ఒక తటాకం నిర్మించాలని సంకల్పించారు. ఆ తటాక నిర్మాణం కాంట్రాక్టు విజయవాడ నివాసి అయిన కమ్యూనిస్టు భావాలు గల నాస్తికునికి లభించింది. 1916 మే నెల నుండి చెరువు నిర్మాణం పనులు ప్రారంభమయింది. తొలి రోజు కూలీల సలహా మేరకు శ్రీ స్వామి వారి వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభించటానికికు మొదట తిరస్కరించినా, తదుపరి శ్రీ స్వామి వారి దివ్య రూపాన్ని దర్శించి నాకు ఈ కాంట్రాక్టులో అనుకున్న మేర లబ్దిపొందిన యెడల నీకు నీడ ఏర్పాటు చేస్తానని మనసులో సంకల్పించుకున్నాడు.



ఆ రోజు నుండి సుమారు 200 మంది కూలీలతో రెండు సంవత్సరాలపాటు పని చేయించి తటాక నిర్మాణం పూర్తి చేశారు. ఆ శ్రామికులు స్వామి వారి పరిసర ప్రాంతాలలో తాత్కాలిక నివాసం ఏర్పాటుచేసుకొని ప్రతినిత్యం స్వామి వారికి జరుపు భజన సంకీర్తనలతో పాలుపంచుకొని స్వామి యందు అచంచల భక్తి విశ్వాసాలతో ఉన్నారు.

ఆ నిర్మాణ కాలంలో ఎలాంటి యంత్ర పరికరాలు లేకపోయినా వాతావరణ అవరోధాలు వచ్చినా అతను అనుకున్న దానికన్నా తక్కువ కాలంలో తటాక నిర్మాణం పూర్తి చేసి లాభం చేకూర్చుకొని ముందు అనుకున్నట్లుగా తటాక నిర్మాణం పూర్తి అయిన వెంటనే ఆ శ్రామికులు, కాంట్రాక్టర్ ఎంతో ఉత్సాహంతో ఆ కాలంలో మాచర్ల ప్రాంతంలో లభ్యమైన 8+4 నాపరాళ్ళతో గోడలుగా అదే సైజురాళ్ళతో పై కప్పుగా జాయింట్లతో చెరువులో లభ్యమైన బంకమట్టితో దేవాలయ రూపం తెచ్చి తమ భక్తిని, కృతజ్ఞతను చాటుకున్నారు.

కాలక్రమంలో శ్రీ స్వామి వారి అనుగ్రహం పొందిన భక్తుల ద్వారా దశదిశలుగా వారు మరియు మొదలగువారు ఈ క్షేత్రాభివృద్ధికి తోడ్పడుచూ ఆనాటి రాజధాని చెన్నపట్నంకు వెళ్ళి రెవిన్యూ రికార్డులను పరిశీలించి రికార్డులలో లక్ష్మీనరసింహ నిర్మాణ వివరము లభ్యము కాక తిరిగి వచ్చినారు.

1960 ప్రాంతంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈ దేవాలయాలను ప్రభుత్వ ఆధీనంలోనికి చేర్చుకొని కార్యనిర్వాహణాధికారి పరిపాలనలోనికి వచ్చింది. అప్పటికే కొన్ని వందల సంవత్సరాల నుండి కొండపై దేవాలయంలో భాగవతుల వారు పాంచరాత్ర ఆగమంతో పూజా కైంకర్యాలను జరిపేవారు. 1980 వరకు ఒక శనివారం మాత్రమే మానవుల పూజ మహానైవేద్యం జరుగుచుండేది.

దిగువ భాగంలో ప్రసన్నాంజనేయ స్వామికి సుమారు 1950 నుండి శ్రీ అన్నవరపు సత్యనారాయణ గారిచే స్మార్తాగమం ప్రకారం



పూజాకైంకర్యాలు జరుగేవి. 1978 వరకు దేవాలయం ముందు భాగ కొష్టము వలె ఉండెడిది. అప్పటి శాసనసభ్యులు కార్యనిర్వహణాధికారి దేవాలయ జీర్ణోద్ధరణ సంఘం అధ్యక్షులు మారెడ్డి వెంకటరెడ్డి గార్ల కృషితో ప్రభుత్వం వారు సర్వశ్రేయోనిధి నుండి ధనంతో సేకరించి దేవస్థానము వద్ద ఉన్న కొంత ధనముతో గర్భాలయం ప్రాచీన సాంప్రదాయంగా రాతికట్టుబడితో నిర్మింపజేసి ఆలయ శిఖర ప్రతిష్ఠాపన జరిపారు. ఆనాటి నుండి అర్చకుల నిత్య నైవేద్య అభిషేకాదులు జరుగుచున్నవి. 1981-84 మధ్యలో విశాలమైన 100×60 ముఖమండపం అప్పటి ధర్మకర్తల మండలి కార్యనిర్వాహణ అధికారి కృషితో నిర్మింపబడింది.

16.07.1983 నుండి నిత్యవేదపారాయణ కొరకై వేదపండితుని నియమించారు. 1984-87 ఈ క్షేత్రంలో విశేషంగా ప్రతినిత్యం పొంగలి చేసికొనే భక్తుల సౌకర్యార్థమై 08.03.1992లో సుమారు 40పొయ్యిలతో పొంగలిశాలను ఏర్పాటు చేశారు. 1992-94 ఆంధ్రదేశంలోనే చాలా తక్కువగా కనపడుతున్న ప్రాకారమండప నిర్మాణం భక్తుల సహకార సంపత్తితో నిర్మించారు. దేవాలయానికి ఈ నిర్మాణం ఎంతో శోభచేకూర్చింది.

1984లో దాతల సహకారంతో స్వామి వారి ధ్వజదండ ప్రతిష్ఠ జరిగింది. 1999 లో సుమారు 8 లక్షల రూపాయల దేవస్థాన నిధులతో దక్షిణ రాజగోపుర నిర్మాణం కలశ ప్రతిష్ట వైభవంగా జరిగింది. నిత్య వేదపారాయణ కొరకై వేదపండితుని నియమించారు. 1984-87 ఈ క్షేత్రంలో సంవత్సరానికి పదివందలకు పైగా జరుగు వివాహశుభకార్యాలు జరిగినవి. ఈ దేవాలయానికి నాలుగు దిక్కులలో రాజగోపురాలు ఉండటం ప్రాకార మండపం నిర్మింపచేయుటం ఆగమశాస్త్ర ప్రకారం అభిషేక, అర్చన, హారతి, వేదపారాయణాదులు, ప్రదోషకాలార్చనలు జరుగటం ఈ క్షేత్ర వైభవానికి నిదర్శనం.

వాస్తు ప్రకారంగా దక్షిణ నైరుతి దిక్కుగా ఎత్తైన పర్వతం, ఉత్తర ఈశాన్యంలో సువిశాలమైన భవనాశి తటాకం నిత్యమూ జలంతో నిండి ఉండటం విశేషం. ఈ క్షేత్రం లక్ష్మీనరసింహ క్షేత్రం అగుటచే దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతున్నది. ఈ క్షేత్రాభివృద్ధికి ఎన్నో విధాలుగా సహకరించిన దాతలు, భక్తులు, అధికారులు, శాసనసభ్యులు, మంత్రివర్యులు, కార్యనిర్వాహణాధికారులు, ట్రస్టుబోర్డు సభ్యులు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి పరిపూర్ణ అనుగ్రహం పొందియున్నారు.

❄❄❄❄❄

# రాష్ట్రంలో రాజకీయ అనిశ్చితి

రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ అండతో రాష్ట్ర శాసనసభలో అవిశ్వాస తీర్మానం గండం నుంచి గట్టెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు మరో ఏడాది మోయక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. 'కిరణ్–బాబు' భాయి...భాయి..' లాగా సాగిన అవిశ్వాస తీర్మానం ప్రహసనంలో ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం మరింత గట్టిపడింది. సుమారు నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఏర్పడిన అనిశ్చిత రాజకీయ పరిణామాలకు ఎపుడెపుడు తెరపడుతుందా? ఎపుడు మళ్లీ సాధారణ ఎన్నికలు వస్తాయా! అని ఎదురు చూస్తున్న రాష్ట్ర ప్రజలకు మాత్రం తీరని ఆశాభంగమే మిగిలింది. విద్యుత్ బిల్లులతో ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయి.

విద్యుత్ మోతల కారణంగా పేదలే కాదు, ఉద్యోగులు, రైతులు, కూలీలు అందరూ బెంబేలెత్తుతున్నారు. కనీ వినీ ఎరుగని రీతిలో విద్యుత్ సంస్థలు వడ్డిస్తున్న చార్జీల భారానికి యావన్మంది తల్లడిల్లుతున్నారు. ఏరకంగా చూసినా ప్రభుత్వం ఎవరికీ ఊరట కలిగించే విధంగా వ్యవహరించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో కిరణ్ సర్కారుపై ప్రజలెవ్వరికీ అంతగా ప్రేమలేదు. దివంగత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్‌రెడ్డి మరణం తరువాత గద్దె నెక్కిన ముఖ్యమంత్రి కె.రోశయ్య పాలనలో తీవ్రస్థాయిలో ప్రాంతీయ ఉద్యమాలు తలెత్తినప్పుడే రాష్ట్రం పరిస్థితి అతలాకుతలం అయింది. కాంగ్రెస్ అధిష్టానం వక్రబుద్ధితో వేసిన ఆపచికల ప్రభావం వల్లనే రాష్ట్రంలో రావణకాష్టం ఇప్పటికీ రగులుతూ ఉంది. ఇప్పటికే ప్రాంతీయ ఉద్యమాల సెగతో అల్లాడుతున్న తెలుగువాడి నెత్తిన కిరణ్ సర్కారు మోయలేని భారం విద్యుత్ చార్జీల రూపంలో వేయడం వల్ల దిక్కుతోచని విధంగా పరిస్థితి తయారైంది. ఏ రకంగా చూసిన ప్రజలకు కొంతైనా ఆమోదయోగ్యమైన పాలన అందించని ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వంపై సామాన్యులకు ఆగ్రహం కలుగుతున్నా, ప్రధాన ప్రతిపక్ష నేత ఎన్.చంద్రబాబునాయుడు మాత్రం ప్రేమానురాగాలు కురిపించారు.

మార్చి 15, 2013వ తేదీన అసెంబ్లీ సాక్షిగా జరిగిన అవిశ్వాసతీర్మానంపై ఓటింగ్‌లో సందర్భంగా తన ఎమ్మెల్యేలతో తటస్థ పాత్ర పోషించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఊపిరులూదారు. ఇలా అధికారపక్షమైన కాంగ్రెస్‌కు, ప్రధాన ప్రతిపక్షమైన టిడీపీ అండగా నిలిచిన అరుదైన ఘట్టం ప్రపంచ చరిత్రలో ఎక్కడా జరుగలేదని నిరూపించారు. చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయంగా ఆయనకు ఏమాత్రం లబ్ది చేకూర్చకపోగా ప్రజల దృష్టిలో టిడీపీ పలుచన




ఈ విషయం తేటతెల్లం అయింది. 'వస్తున్నా.. మీ కోసం!' అంటూ ఊరూరా తిరుగుతూ కిరణ్ ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతున్న చంద్రబాబు అసెంబ్లీలో అవిశ్వాసతీర్మానం విషయం వచ్చేటప్పటికి వెనుకంజ వేశారు. పాదయాత్రలో ఈ ప్రభుత్వం ఒక్క రోజైనా కొనసాగడానికి వీల్లేదని బాబు నిప్పులు చెరుగతూ వచ్చారు.

అసెంబ్లీలో అదే ప్రభుత్వాన్ని గద్దె దించే సువర్ణావకాశం వచ్చినప్పుడు మాత్రం అందిపుచ్చుకోలేదు. అసెంబ్లీలో అవిశ్వాసం అవడానికి అవకాశం కలిగించింది. ఏమాశించి చంద్రబాబు ఇలా వ్యవహరించారు? అని పార్టీ శ్రేణుల్లోనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యే విధంగా ఆయన ఎత్తుగడలుంటున్నాయి.

కిరణ్ సర్కారు పడిపోయి ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే కాంగ్రెస్‌తో పాటుగా తాను కూడా ఓడిపోతాననే భయంతో టీడీపీ అధినేత ఈ నిర్ణయం తీసుకున్నారనేది సర్వత్రా వ్యక్తమవుతున్న విమర్శలు. అంతేకాదు, చంద్రబాబుకు కేసుల భయం కూడా ఉంది. రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీయడానికి వారి

ప్రతిష్టను దిగజార్చడానికి సీబీఐని కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం ఒక అస్త్రంగా వాడుకుంటోంది.

అందుకు ఎన్ని ఉదాహరణలు చెప్పినా తక్కువే అవుతుంది. చంద్రబాబు తన తొమ్మిదేళ్ళపరిపాలనలో తీసుకున్న నిర్ణయాలను తిరగదోడటం ఇష్టంలేక వై.యస్. రాజశేఖర్‌రెడ్డి ఊరకున్నారు. అందుకు ప్రధాన కారణం ఏమిటంటే ప్రజాన్యాయస్థానంలో ఓడిపోయిన వ్యక్తిపై కేసులు నడిపించి చట్టపరంగా వేధిస్తే సానుభూతి లభిస్తుందని ఆయన భావించారు. అంతేకారు, ఇలా చేయడం వల్ల తన ప్రతిష్ట కూడా మసకబారుతుందని అనుకున్నారు. అందుకే బాబుపై కేసుల విషయంలో ఆయన అంతగా ఆసక్తి చూపలేదు. కానీ, బాబు పాలనలో కొన్ని నిర్ణయాల్లో తీవ్రమైన తప్పిదాలున్నట్లు కిరణ్ గద్దెనెక్కగానే ఆ ఫైళ్లను తెప్పించి సేకరించారు. వాటిని సీబీఐకి అందజేయడానికి వీలుగా కేంద్ర ఆర్థిక మంత్రి (ఒకప్పటి హోంమంత్రి) పి. చిదంబరంకు చేర్చారు. చంద్రబాబు ఇక్కడ ఏ మాత్రం తేడాగా వ్యవహరించినా అక్కడ ఆయన ఫైళ్ళు కదిలి విచారణ దాకా వ్యవహారం వెళుతుంది. ఐఎంజీ భారత్ అనే అడ్రస్‌లేని కంపెనీకి అడ్డగోలుగా విలువైన భూములను కేటాయించడం ఒక్కటి చాలు బాబుపై విచారణకు ఆదేశించడానికి. అందువల్లనే బాబు ఇప్పుడు కాంగ్రెస్ కనుసన్నల్లో వ్యవహరించాల్సిన పరిస్థితి.

ఆయన ఇటు రాష్ట్రంలో గానీ, అటు కేంద్రంలో గానీ గట్టిగా కాంగ్రెస్ ప్రభుత్వాలను ఎదిరించలేరు. ఎంతసేపూ తీవ్రమైన విమర్శలు చేస్తూ గడపాల్సిందే తప్ప ఆచరణలో మాత్రం కాంగ్రెస్‌కు కష్టం కలిగించే ఒక్క పనీ ఆయన చేయరు. ఇక నిత్యం ఇటు జగన్‌ను, మూడున్నరేళ్ల క్రితం మృతి చెందిన వై.ఎస్‌ను విమర్శించడానికే ఆయన తన శక్తినంతా వినియోగిస్తుంటారు. అందుకే టీఆర్ఎస్, వైఎస్సార్ కాంగ్రెస్, మరికొన్ని ప్రతిపక్షాలు కలిసి ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై ఆయన తటస్థంగా వ్యవహరించారు. ప్రపంచ



ప్రజాస్వామ్య చరిత్రలో అధికారపక్షానికి ప్రతిపక్షం అండగా నిలవడం ఒక రికార్డే. ఈ విషయంలో టీడీపీ తన రాజకీయ భవిష్యత్తును సైతం ఫణంగా పెట్టింది. కిరణ్ సర్కారుకు ప్రజాదరణ లేదనేది ఇటీవల కాలంలో జరిగిన అనేక సర్వేలు వెల్లడించాయి.

ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా మనగలుగుతున్న ఒక సర్కారు విషయంలో ప్రజల పక్షాన ఉండాల్సిన ప్రధాన ప్రతిపక్షం ప్రభుత్వ పక్షాన నిలవడం జీర్ణించుకోలేని పరిణామం. గత ముప్ఫై ఏళ్ల రాష్ట్ర రాజకీయాలను పరిశీలిస్తే అధికార, ప్రధాన ప్రతిపక్షాలు రెండూ ఇంతటి అవగాహనతో వ్యవహరించిన సందర్భం మరొకటి లేనేలేదు. ప్రధాన ప్రతిపక్షం తటస్థంగా వ్యవహరించినప్పటికీ మైనారిటీ బలంతో మెజారిటీని నిరూపించుకున్న ముఖ్యమంత్రిగా నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి చరిత్రలో కెక్కారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా (అవిశ్వాసతీర్మానానికి వ్యతిరేకంగా) 142 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 58 ఓట్లు వచ్చాయి.

64 మంది టీడీపీ ఎమ్మెల్యేలు తటస్థ పాత్రను నిర్వర్తించారు. ఇద్దరు ఎమ్మెల్యేలకు కోర్టు ఉత్తర్వుల కారణంగా ఓటు హక్కు లేదు. మరో 28 మంది సభకు రాకుండా గైర్హాజరు అయ్యారు. మజ్లిస్, లోక్‌సత్తా, మరి కొందరు స్వతంత్రులుగా గైర్హాజరు అయిన వారిలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో టీడీపి కనుక అవిశ్వాసతీర్మానాన్ని తానే స్వయంగా ప్రతిపాదించినా, లేక మద్దతు ఇచ్చి ఉండినా కిరణ్ ప్రభుత్వం కుప్పకూలి ఉండేది. వాస్తవానికి అవిశ్వాస తీర్మానంపై చర్చ చాలా నెలల నుంచే జరుగుతూ ఉంది. అవిశ్వాసం పెట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ కోరితే మీరే ఎందుకు పెట్టకూడదని టీడీపీ అధినేత ఎన్. చంద్రబాబునాయుడు వైఎస్సార్ కాంగ్రెస్‌కు ప్రతి సవాలు విసురుతూ వచ్చారు. గద్దె మీద ఉన్న ప్రభుత్వం ప్రజా వ్యతిరేకనిర్ణయాలు తీసుకుంటున్నదనుకున్నప్పుడు, ప్రజలకు ఇబ్బందిగా పరిణమించినపుడు ప్రజల పక్షాన నిలబడి దానిని గద్దె దించేందుకు అంది వచ్చే ప్రతి అవకాశాన్ని ప్రధాన ప్రతిపక్షం తీసుకోవాలి. కానీ టీడీపీ మాత్రం ఆ బాధ్యత తనది కానట్లుగా వ్యహరించింది.

విద్యుత్ చార్జీల పెంపు, విద్యుత్ కోతలతో రాష్ట్రం అల్లాడుతోంది. ఉపశమన చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోంది. విద్యుత్ అవసరాల విషయంలో ముందుగానే అంచనా వేసి తగిన చర్యలు తీసుకోగలిగితే కొంతలో కొంత పరిస్థితి మెరుగై ఉండేది. వ్యవసాయ రంగం పరిస్థితీ అలాగే ఉంది. వ్యవసాయ ఉత్పత్తుల క్షీణత రాష్ట్రంలో ప్రారంభం అయింది. ధరల పెరుగుదల, చార్జీల పెంపుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రతిపక్షమే ముందుండి అధికారపక్షాన్ని ఇరుకున పడే విధంగా వ్యవహరించాలి. ప్రజా కోణంలో ఆలోచిస్తే కిరణ్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కారణాలు మెండుగా ఉన్నాయి. కానీ చంద్రబాబు మాత్రం రాజకీయ కోణంలో ఆలోచించారు.

తాను కనుక అవిశ్వాసం పెట్టినా,

బలపర్చినా కిరణ్ సర్కారు పడిపోతుందనే విషయం బాబుకు బాగా తెలుసు. అదే కనుక జరిగితే ఆ తరువాత వచ్చే ఎన్నికలను ఎదుర్కోవడానికి బాబు జంకుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో శాసనసభకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్‌తో పాటు టీడీపీ కూడా పరాజయాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందనే అంచనాతో బాబు ఉభయతారకంగా అవిశ్వాసతీర్మానానికి మద్దతునివ్వలేదనేది స్పష్టంగా వెల్లడైంది. అవిశ్వాసతీర్మానాన్ని ఒక్క రోజులో తుస్సుమనిపించారు అని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. వాస్తవానికి తుస్సుమనిపించింది ఆయనే, అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి నెల రోజుల ముందు పాదయాత్రలో విలేకరులు అవిశ్వాసం గురించి ప్రస్తావించినపుడు పెడతామని కొద్దిసేపు, కాదని కొద్దిసేపు చెప్పి చంద్రబాబు నిలకడలేని తనాన్ని బయటపెట్టుకున్నారు. ఈ విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్, టీడీపీ మధ్య దాగుడుమూతలు సాగుతూ ఉండగానే టీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు ఓ అడుగు ముందుకేసి అవిశ్వాస తీర్మానానికి సై అంటూ తెరతీశారు. ఈసర్కారు ఉండకూడదని ప్రజల్లో తిరుగుతున్న టీడీపీ అధినేత చంద్రబాబును ఇరకాటంలో పడేయటానికి ఆయన ఈ ఎత్తుగడను వేశారు. ముందునుంచీ అవిశ్వాసం పెట్టాలంటూ కోరుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ కూడా తాను వెనుకబడరాదనే ఉద్దేశ్యంతో వేరుగా అవిశ్వాసానికి మరో నోటీసు ఇచ్చారు. 34 సభ్యుల బలం గల (చెరో 17 స్థానాలు) ఈ రెండు ప్రతిపక్షాలు అవిశ్వాసానికి ముందుకు వచ్చినపుడు అనివార్యంగా టీడీపీ కూడా కలిసి వస్తుందని అందరూ ఊహించారు. టీడీపీ కలసి రాదని ఈ రెండు పక్షాల నేతలకు ముందుగానే తెలిసినా ప్రధాన ప్రతపక్షం వైఖరిని ప్రజల్లో ఎండగట్టాలనేదే వారి ముఖ్య ఎజెండాగా కనిపించింది.

బాబు ఇదే వైఖరిని అవలంబిస్తారని కేసీఆర్ ముందే అంచనా వేసారు. కానీ వైఎస్సార్ కాంగ్రెస్ మాత్రం బాబు ఈ పాచిక నుంచి తప్పించుకోలేరని భావించింది. ప్రభుత్వాన్ని నిత్యం విమర్శిస్తున్న చంద్రబాబు ఇపుడు కనుక తమతో కలిసి రాకపోతే రాజకీయంగా నష్టపోతారని అంచనా వేస్తూ ఆ భయంతోనైనా టీడీపీ మద్దతు నిస్తుందని అనుకున్నారు. అందుకే వైఎస్సార్ కాంగ్రెస్ నేతలు పరుష వ్యాఖ్యలతో దమ్ముంటే అవిశ్వాసానికి మద్దతు పలకాలని బాబుకు సవాళ్లు విసురుతూ వచ్చారు. కానీ బాబుపై అవేమీ పనిచేయలేదు. వీరి సవాళ్లకు రెచ్చిపోయి తాను కనుక ముగ్గులోకి దిగితే



ముందస్తుగా ఎన్నికలొస్తే దారుణంగా నష్టపోతానని జంకి వారెంతగా ఒత్తిడి తెచ్చినా స్పందించలేదు. పైగా అధికారపక్షంతో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు ఈ విషయమై నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వచ్చారు.

అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చాక కనీసం రెండు లేదా మూడు రోజుల గడువు తీసుకొని దానిపై చర్చకు, ఓటింగ్‌కు అవకాశం కల్పించే సంప్రదాయం పార్లమెంటరీ ప్రజాస్వామయ్యంలో ఎప్పటి నుంచో ఉంది. టీడీపీయేతర ప్రతిపక్షాలు కూడా ఇదే విధంగా ఉంటుందని భావించాయి. కానీ అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించిన రెండో రోజునే అనూహ్యమైన రీతిలో శాసనసభ స్పీకర్ నాదెండ్ల మనోహర్ అనుమతి కోసం సభ ముందుంచారు. అనుమతి లభించగానే అదే రోజు ఎంత రాత్రి అయిన ఓటింగ్ తీసుకొని ముగిద్దామని ఆయన ప్రకటించారు. 14వ తేదీన టీఆర్ఎస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు అవిశ్వాసం నోటీసులు ఇవ్వడం 15వ తేదీ ఉదయం వాటిపై సభ నుంచి లీవు తీసుకోవడం చర్చను ప్రారంభించడం ఒకదాని వెనుక మరొకటి జరిగిపోయాయి. ఇది ఓ రకంగా అసాధారణమైన ప్రక్రియ.

వాస్తవానికి పార్లమెంటరీ నిబంధనల ప్రకారం అవిశ్వాసానికి లీవు లభించిన రోజే చర్చ, ఓటింగ్ జరపాలని ఏమీ లేదు. దీనినే ఆసరాగా చేసుకొని స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించారు. స్పీకర్ నిర్ణయమే ప్రభుత్వానికి శ్రీరామరక్షగా నిలిచింది. అవిశ్వాసం సభలో చేపట్టేటప్పటికీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు పాదయాత్రలో ఉన్నారు. తీర్మానాన్ని ఎవరు ప్రతిపాదించాని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకుడుగా ఆయన సభకు హాజరు కావాలి. ఆయన రాకపోవడం, టీడీపీ సభ్యులు అవిశ్వాసానికి దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకోవడంతోనే దానిపై ఫలితం ఎలా ఉంటుందో చర్చ ప్రారంభం కాకముందే తేలిపోయింది. క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిన తరువాత ఏ జట్టు గెలుస్తుందో ముందుగానే తెలిసిపోయిన చందంగా ఆ రోజు అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానం మారిపోయింది. అయితే టీడీపీ మాత్రం అవిశ్వాసం తీర్మానంపై జరిగిన చర్చను చక్కని అవకాశంగా తీసుకొని దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డిని,

ఆయన కుమారుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని తీవ్రంగా విమర్శించడానికి ఉపయోగించుకుంది. అవిశ్వాసతీర్మానం వ్యవహారంతో టీడీపీ కి నిమిత్తం లేకపోయినా సభా నిబంధనల ప్రకారం ఆ పార్టీకి మాట్లాడ్డానికి అన్ని ప్రతిపక్షాల కన్నా ఎక్కువ సమయం కేటాయించారు. ఆ పార్టీ తరుపున మాట్లాడిన తెలుగుదేశం నేతలంతా ప్రస్తుత కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని సుతిమెత్తగా విమర్శించి తమ అస్త్రాలన్నీ ఎక్కువగా వైఎస్ పైనా, ఆయన కుటుంబీకులపైనే ఎక్కుపెట్టారు. చనిపోయిన వ్యక్తిపై విమర్శలు చేస్తున్నామన్న విచక్షణను కూడా ఆ పార్టీ నేతలు మర్చిపోయారు. వై.ఎస్‌ను విమర్శిస్తే ఆయన ప్రతిష్టను తగ్గించవచ్చనే ఏకైక ఎజెండాతో వారి ఉపన్యాసాలు సాగాయి. యధేచ్ఛగా వారి అనుచిత విమర్శలన్నీ టీవీలన్నింటిలో ప్రత్యక్ష



ప్రసారాల్లో వచ్చేసిన తరువాత వాటిని రికార్డుల్లో నుంచి తొలగిస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్ ప్రకటించారు.

అలాగే వై.ఎస్‌ను విమర్శిస్తున్నప్పుడు అధికారపక్షం నుంచి కూడా పెద్దగా ప్రతిఘటన రాలేదు. వై.ఎస్‌ను ఎంత విమర్శిస్తే ఆ మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదరణను తగ్గించవచ్చనే ఉద్దేశ్యంతో టీడీపీ ఈ విమర్శలకు దిగినట్లుగా ఉంది. సభలో లేని వ్యక్తుల గురించి ఏవైనా ఆరోపణలు, విమర్శలు చేయాలనుకున్నప్పుడు ముందస్తుగా స్పీకర్‌కు నోటీసు ఇచ్చి అనుమతి పొందాలి. స్పీకర్ సాక్షిగా జరుగుతున్న ఈ విమర్శలను అడ్డుకోవడానికి వైఎస్సార్ కాంగ్రెస్ నేతలు శోభానాగిరెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ప్రయత్నిలు ఫలించలేదు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనేత్తినా సభలో దిక్కులేకపోయింది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా సరే పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు విశేష ప్రాధాన్యత ఉంటుంది. సభ నియమాల ప్రకారం జరగబ లేదని ఏ సభ్యుడు భావించినా దానిని ఎత్తి చూపడానికి ఉపయోగించే అస్త్రం ఇది. అనివార్యంగా స్పీకర్ దీనికి అనుమతించాల్సిన అవసరం ఉంది.

అయితే 15వ తేదీ అవిశ్వాసంపై చర్చ సందర్భంగా ఇవన్నీ గాలికి ఎగిరిపోయాయి. ఒక దశలో సాక్షాత్తూ వై.ఎస్. సతీమణి, వైఎస్సార్ కాంగ్రెస్ సభా పక్షం నాయకురాలు లేని ఆగ్రహంతో ఇది కిరణ్ సర్కారుపై పెట్టిన అవిశ్వాసంపై జరుగుతున్న చర్చలాగా లేదని వైఎస్‌ను విమర్శించడానికే అన్నట్లుగా ఉందని అన్నారు.

ప్రతిపక్షానికి తగినంత బలం లేకపోయినా ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అవిశ్వాసతీర్మానాలు ప్రతిపాదించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి మరణం తరువాత బొటాబొటి మెజారిటీతోనే ప్రభుత్వం నెట్టుకొస్తోంది. ఇలాంటప్పుడు ప్రతిపక్షం అంటే అధికారపక్షానికి బెరుకు ఉండాలి. ఎపుడు ఏం జరుగుతుందోన్న భయాందోళనలోకి పాలకులను ప్రతిపక్షం నెడుతూ ఉండాలి. కానీ అదేమీ ఈ రాష్ట్రంలో జరగడం లేదు. 2004-09 మధ్య కాలంలో టీడీపీకి 46 సీట్ల బలం మాత్రమే ఉన్నా ఒక సారి అవిశ్వాసతీర్మానాన్ని ప్రతిపాదించారు. అంతే కాదు, అవకాశం చిక్కినప్పుడల్లా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాజీనామా చేయాలని ప్రతిపక్ష నేత చంద్రబాబు డిమాండ్‌చేసేవారు. వైఎస్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు అధికారపక్షంపైకి ఒంటికాలిపై లేస్తూ ఉండిన చంద్రబాబు దూకుడు ఇపుడు ఏమైంది?

బలమైన ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తూ ఉండిన వై.ఎస్.ను ఎదుర్కోవడానికి ఉత్సాహపడినంతగా బాబు ఇపుడు ఎందుకు పైపై విమర్శలతో సరిపెట్టుకుంటున్నారు అనేది టీడీపీ వర్గాలకే మింగుడుపడకుండా ఉంది. చంద్రబాబు, వై.ఎస్. హయాంలో స్పీకర్ కె.ఆర్.సురేష్‌రెడ్డిపై తన బలం చాలదని తెలిసి కూడా అభిశంసన తీర్మానం పెట్టి రాష్ట్ర శాసనసభ చరిత్రలో ఒక అసాధారణ సంప్రదాయాన్ని నెలకొల్పారు. అపుడు ఆయన నిర్వహించిన ప్రతిపక్ష పాత్రను సమర్థించినా ఇపుడెందుకు అలా వ్యవహరించడం లేదనేది రాజకీయవర్గాల్లో జరుగుతున్న చర్చ. బలంగా ఉన్న అధికారపక్షంపై కయ్యానికి కాలు దువ్విన బాబుకు ఇపుడున్న పరిస్థితులు సువర్ణావకాశంగా ఉన్నాయి.

నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం బలహీనంగా ఉంది. అత్తెసరు మెజారిటీతో ఎప్పటికప్పుడు మారుతన్న ఎమ్మెల్యేలతో కుంటుతూ నడుస్తోంది. వాస్తవానికి బాబు కనుక చిత్తశుద్ధితో పూనుకుంటే కిరణ్ ప్రభుత్వాన్ని పడగొట్టడం తేలికైన పని. ముఖ్యంగా ఈ ప్రభుత్వం వల్ల తమకు నష్టం జరుగుతోందని ప్రజలు భావిస్తున్న తరుణంలో, కాంగ్రెస్ ప్రభుత్వం మనుగడ సాగించరాదని అనుకుంటున్న సమయంలో బాబు అవిశ్వాసానికి పూనుకుని ఉంటే ప్రజామోదం ఉండేది. సహ ప్రతిపక్షాలైన వైఎస్సార్ కాంగ్రెస్, టీఆర్ఎస్ ఎపుడెపుడా అని ఎదురు చూస్తున్నాయి.

ఈ శాసనసభ సమావేశాల్లో టీడీపీ కనుక అవిశ్వాస తీర్మానం కిరణ్‌సర్కారుపై పెట్టి ఉంటే, కాంగ్రెస్ నుంచి మరో డజను మంది సభ్యులు అవిశ్వాస తీర్మానం సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారేవారు. టీడీపీ, వైఎస్సార్ కాంగ్రెస్, టీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, మజ్లిస్ పార్టీలు మద్దతు పలికేవి. ముఖ్యంగా మొన్న ఓటింగ్‌లో పాల్గొనకుండా బయటకు వెళ్ళిపోయిన మజ్లిస్ పార్టీ తన ఏడుగురు సభ్యులతో సభలోనే ఉండి కిరణ్‌కు వ్యతిరేకంగా ఓటు వేసి ఉండేది. తాను అవిశ్వాసం పెడితే ప్రభుత్వం కొనసాగబోదని ముందుగానే తెలుసుకున్న బాబు విధిలేని పరిస్థితుల్లో అందుకు పూనుకోలేదని అంటున్నారు. అందుకు కారణం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న జగన్ హవా అనేది వేరేగా చెప్పాల్సిన అవసరం లేదు.

ప్రజా విశ్వాసం ఇప్పటికే కోల్పోయిన కిరణ్ ప్రభుత్వంపై ఇపుడు క్రమంగా ఎమ్మెల్యేలు కూడా నమ్మకాన్ని కోల్పోతున్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు కాపాడరనేది రాష్ట్ర శాసనసభ చరిత్రలో కలకాలం నిలిచిపోతుంది.

కాంగ్రెస్‌కు ఉన్న బొటాబొటి మెజారిటీని బట్టి ఈ ప్రభుత్వం పూర్తికాలం మనుగడ సాగించలేదేమోనన్న అనుమానాలు తొలి నుంచి ఉన్నాయి. ప్రాంతీయ ఉద్యమాల నేపథ్యంలో గత మూడేళ్లుగా ప్రధాన ప్రతిపక్షం వెన్నుదన్నుగా ఉండటవే ఇక్కడ అధికారపక్షానికి వరంగా మారింది. ప్రజాక్షేత్రంలో అధికార ప్రతిపక్షాలు రెండింటికీ పెద్దగా ఆదరణ లేదు. సాధారణంగా అధికారపక్షం ప్రాభవం కోల్పోతే ఆ మేరకు ప్రజలు ప్రతిపక్షాన్ని ఆదరించాలి. కానీ ఇక్కడ మాత్రం కొత్తగా ఏర్పడిన వైఎస్సార్ కాంగ్రెస్ పట్ల ప్రజలు మొగ్గును ప్రదర్శిస్తున్నారు. తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో టీఆర్ఎస్‌కు ప్రాబల్యం ఉంది. అందుకు కాంగ్రెస్, టీడీపీ రెండూ ఎన్నికలు ఎదుర్కోవడానికి ఇష్టపడడం లేదు. ప్రస్తుతం ఉన్న శాసనసభ పదవీకాలం 2014 మే నెలతో ముగుస్తుంది. ఈ లోపుగా అంటే 2014 మార్చి, ఏప్రిల్ నెలల్లో ఎన్నికలు జరుగాల్సి ఉంది. అంటే మరో ఏడాది లోపు ఇంక పెద్దగా ఏమీ మార్పులు ఉండవు కనుక రాష్ట్ర ప్రజలు అప్పటి వరకూ ఓపిక పట్టక తప్పని పరిస్థితులు కనిపిస్తున్నాయి.




### అనర్హత తప్పదా...!?

అధికారపక్షం నుంచి తొమ్మిది మంది ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సుజయ్ కృష్ణరంగారావు, గొట్టిపాటి రవికుమార్, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, పేర్ని వెంకట రామయ్య, ఆళ్లనాని, జోగి రమేష్, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, రాజేష్ విప్‌ను ఉల్లంఘించి అవిశ్వాసానికి అనుకూలంగా ఓట్లేసినందుకు వారిని అనర్హులను చేసేందుకు ప్రస్తుతం కాంగ్రెస్ మీనమేషాలు లెక్కిస్తోంది. వీరందరిపై అనర్హత వేటు వేయాలని చీఫ్‌విప్ గండ్ర వెంకటరమణారెడ్డి ఇప్పటికే స్పీకర్‌ను ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై తక్షణం స్పీకర్ చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాలి. వీరిపై అనర్హత వేటు వేశాక వచ్చే ఉప ఎన్నికలలో గెలుస్తామనే నమ్మకం కాంగ్రెస్ పార్టీకి లేదు. అందుకు సాధ్యమైనంత ఎక్కువకాలం నిర్ణయాన్ని వాయిదా వేస్తారని చెబుతున్నారు. అలా కాకుండా త్వరగా నిర్ణయం తీసుకుంటే రాష్ట్ర ప్రజలు మరిన్ని ఉప ఎన్నికలు చవి చూడక తప్పదు. ఇక తెలుగుదేశం నుంచి విప్‌ను ఉల్లంఘించిన వై.బాలనాగిరెడ్డి, పిరియా సాయిరాజ్, ఏ.వి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎన్.అమరనాథ్‌రెడ్డి, తానేటి వనిత, కొడాని నానిపై కూడా అనర్హత వేటు వేసే అవకాశం ఉంది. అయితే వారిపై ఫిర్యాదు చేయడానికి టీడీపీ వర్గాలు జంకుతున్నట్లు సమాచారం. ప్రజావ్యతిరేకమైన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేసిన వారిని అనర్హులుగా ప్రకటిస్తే నైతికంగా ప్రజలకు ఏవిధంగా జవాబు చెప్పుకోగలమనే చర్చ వారిలో జరుగుతోంది. ఏది ఏమైనా 2014 ఎన్నికల వరకూ ప్రజలు వేచి చూడక తప్పదనిపిస్తోంది.

హైదరాబాద్ నుండి
"గుండ్లకమ్మ ప్రతినిధి"

# శుభాకాంక్షలు





శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారు
మరియు శ్రీలక్ష్మీనృసింహస్వామి వార్లు
58వ వార్షిక తిరునాళ్ళ మహోత్సవ

# శుభాకాంక్షలతో....

## బొప్పూడి శ్రీనివాసరావు

కాంట్రాక్టర్, సత్తెనపల్లి

# ఆదర్శవాది 'గొట్టిపాటి'




నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడు దివంగత మంత్రి గొట్టిపాటి హనుమంతరావు అని మాజీమంత్రి పాలేటి రామారావు పేర్కొన్నారు. యద్దనపూడిలో హనుమంతరావు 16వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య విధానాలను తు.చ. తప్పకుండా పాటిస్తూ రాజకీయాలు ఎలా నడపాలో హనుమంతరావు దగ్గర తాను నేర్చుకున్నట్లు ఆయన చెప్పారు. నీతి, నిజాయితీలకు నైతికవిలువలకు ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తి హనుమంతరావు అని మాజీ జడ్పీఛైర్మన్ డేవిడ్‌రాజ్ కొనియాడారు. మా పెద్దనాన్న హనుమంతరావు చూపిన రాజకీయ బాటలోనే పయనిస్తూ, ప్రజల సమస్యల కోసం కృషి చేస్తున్నట్లు అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పేదప్రజల అభ్యున్నతికి గృహనిర్మాణం, లిఫ్టులు ఏర్పాటుచేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన తన తండ్రి అడుగుజాడల్లో పయనిస్తానని తనయుడు గొట్టిపాటి నర్సయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో భద్రారెడ్డి, ఉప్పలపాటి చెంగలయ్య, నర్రా శేసగిరిరావు, వీరరాఘువులు, తాటి వెంకటరావు, శివరాత్రి అక్కయ్య, పెంట్యాల శ్రీరామమూర్తి, గోరంట్ల సాంబయ్య, అమర్నేని హనుమంతరావు, కాకోలు పుల్లారావు, ద్రోణాదుల శ్రీనివాసరావు, కాలేషావలి, సులేమాన్, విక్టర్, సుగుణరావు, అద్దంకి నియోజకవర్గం నుంచి ఏఎంసీ ఛైర్మన్ పులికం కోటిరెడ్డి, కరి వెంకటసుబ్బారావు, ముత్తవరపు రమణయ్య, నందిరెడ్డి శ్రీనివాసరావు, కరి పరమేష్, సందిరెడ్డి రమేష్, నర్రా నాగేశ్వరరావు, గుర్రం రంగారావు, మలినేని గోవిందరావు, యద్దనపూడి, మార్టూరు, పర్చూరు, సంతమాగులూరు, బల్లికురవ, ఇంకొల్లు మండలాల గొట్టిపాటి అభిమానులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు. మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు 16వ వర్ధంతి సందర్భంగా గొట్టిపాటి సోదరులు ఘనంగా నివాళులర్పించారు. తనయుడు గొట్టిపాటి నర్సయ్య, రాజుపాలెం, బల్లికురవ, మార్టూరులలో ఏర్పాట్లు చేసిన విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. తరువాత యద్దనపూడిలోని హనుమంతరావు, శేషగిరిరావు, సమాధుల వద్ద నర్సయ్య రవికుమార్, రాంబాబు, భరత్, బాబీ తదితర కుటుంబసభ్యులు నివాళులర్పించారు. అనంతరం భారీగా అన్నదానం నిర్వహించారు.

వాటర్ ప్లాంట్‌కు శంకుస్థాపన :

కాగా గొట్టిపాటి హనుమంతరావు జ్ఞాపకార్థం చిలుకూరివారిపాలెం రు.2 లక్షల విలువతో శుక్రవారం వాటర్ ప్లాంట్‌కు అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, మాజీఎమ్మెల్యే గొట్టిపాటి నర్సయ్యలు శంకుస్థాపన చేశారు.

# శుభాకాంక్షలు





శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారు మరియు శ్రీలక్ష్మీనృసింహస్వామి వార్లు 58వ వార్షిక తిరునాళ్ళ మహోత్సవ **శుభాకాంక్షలతో....**

**యస్. రామకృష్ణ (ఆర్.కె)**

**ఆర్.కె. రెసిడెన్సీ**
మధురానగర్, అద్దంకి.

**ఆర్.కె. ట్రావెల్స్**
ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురు, అద్దంకి.

**సెల్ : 98486 24500, 98482 24500, 92464 24500, 92464 61119, 92464 61110**

# శుభాకాంక్షలు





శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారు
మరియు
శ్రీలక్ష్మీనృసింహస్వామి వార్లు
58వ వార్షిక తిరునాళ్ళ
మహోత్సవ
**శుభాకాంక్షలతో....**

**మురకొండ శ్రీనివాసరావు**
సింగరకొండ

# గ్రామీణ పర్యాటకం



పూనెకు చెందిన వివేక్ శెలవుల్లో విహార యాత్రకు తీసుకెళతానని తన పిల్లలకు చెప్పడంతో వారు తమ తండ్రి తమను ముంబాయి లేదా గోవాకు తీసుకెళతాడని అనుకున్నారు. కాని వివేక్ ఆలోచనలు మరో విధంగా ఉన్నాయి. అతను గ్రామీణ పర్యాటకాన్ని గురించి వినియున్నాడు. ఈసారి అతను తమ పిల్లలకు గ్రామీణ వాతావరణాన్ని చూపించాలన్న ఆలోచనలో ఉన్నాడు. ఈ విషయం తెలిసిన పిల్లలు దిగాలుపడ్డారు. అయితే గ్రామంలో కాలు పెట్టగానే వారు ఎంతో సంతోషపడ్డారు. వాళ్ళకి ఆ గ్రామం బాగా నచ్చింది. వారికి అదో క్రొత్త ప్రపంచం. తమ పిల్లలకు గ్రామీణ వాతావరణం అంతగా నచ్చుతుందని ఎప్పుడూ అనుకోలేదు వివేక్. కొన్ని సమయాల్లో చెట్లపైకి ఎక్కి పూలు కోశారు, ఎద్దుల బండిపైకి ఎక్కారు, ట్రాక్టర్ నడిపారు, గ్రామంలోని బావి వద్ద నీళ్లలో ఆడుకున్నారు, రాత్రి వేళ సాంప్రదాయ నృత్యం, సంగీత కార్యక్రమాలు చూశారు. ఈ గ్రామంలో తన కుటుంబం శెలవుల్లో ఎంతో ఆనందంగా గడిపిందని, ఇటువంటి వాతావరణాన్ని గతంలో తాను ఎన్నడూ చూడలేదని చెప్పాడు. పట్టణంలో ఎన్నడూ చూడని వాతావరణాన్ని తాము అక్కడ చూసినట్లు అతను చెప్పాడు.

పట్టణ ప్రాంతాల్లోని ఎత్తైన భవనాల్లో రణగొణ ధ్వనుల మధ్య నివసిస్తూ, పరుగులెత్తే జీవితాన్ని గడిపేవారు సెలవుల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కోరుకుంటున్నారు. జాతీయ పర్యాటక విధానం – 2002 క్రింద గ్రామీణ పర్యాటకానికి రూపకల్పన జరిగింది. గ్రామీణ పర్యాటకంగా అందులో పేర్కొన్నారు. దాని ద్వారా స్థానిక సమాజాలు ఆర్థికంగా, సామాజికంగా ప్రయోజనం పొందడంతో పాటు స్థానికులు, పర్యాటకుల మధ్య ఇష్టాగోష్టులు పర్యాటక రంగం విస్తరణకు దోహదపడగలవు.

### గ్రామీణ పర్యాటక పథకం :

గ్రామీణ పర్యాటక రంగానికి అవసరమైన మౌలిక వనరులు విస్తరణకు ప్రాధాన్యతనిచ్చే విధంగా గ్రామీణ పర్యాటక పథకాన్ని రూపొందించారు. స్థానిక సమాజాల జీవన స్థితిగతులను మెరుగుపరచే రీతిలో పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడానికి ఐక్యరాజ్యసమితి అభివృద్ధి పథకం సహకారంతో బహురూప పర్యాటక రంగంగా గ్రామీణ పర్యాటక పథకాన్ని విస్తరించారు.

కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ




2002 నుండి సామర్థ్యం నిర్మాణం పథకం కింద సామర్థ్య నిర్మాణ కార్యక్రమాల నిమిత్తం నిధులను విడుదల చేస్తోంది. 2004లో మహారాష్ట్రలోని బారమతి జిల్లాలో 110 ఎకరాల విస్తీర్ణంలో గ్రామీణ పర్యాటకం ప్రయోగాత్మకంగా ప్రారంభమైనట్లు గ్రామీణ పర్యాటక రంగంలో అనుభవం గడించిన పాండురంగ చెబుతున్నాడు. అందులోని 65 ఎకరాల్లో ఉద్యనతోటలు విస్తరించాయి. పట్టణ ప్రాంతాల నుండి పర్యాటకులు విచ్చేసినప్పుడు వారు ప్రధానంగా పట్టువస్త్రాల తయారి కేంద్రాలు, పాల ఉత్పత్తి కేంద్రాలు, ఆహార పరిశ్రమలను సందర్శిస్తారని అతను చెబుతున్నాడు. గ్రామీణ పర్యాటక రంగం ప్రోత్సహానికి మరో ప్రధాన ఉద్దేశ్యం, గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు వలసలను నిరోధించడం. 2004 నుండి మహారాష్ట్రలో 200 కేంద్రాల్లో గ్రామీణ, వ్యవసాయ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించారు. ఇంతవరకు లక్షకు పైగా పర్యాటకులు గ్రామీణ వాతావరణం రుచి చూశారు. దానికి అదనంగా గ్రామీణ పర్యాటక రంగానికి అనుబంధంగా ఉన్న కార్యకలాపాల ద్వారా పలువురు వ్యవసాయదారులు, నిరుద్యోగ యువతకు ఉపాధి లభించింది.

రాజస్థాన్‌లో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ పర్యాటక రంగం గణనీయంగా విస్తరిస్తోంది. రాజస్థాన్ చారిత్రాత్మక కట్టడాలకు, ప్రార్ధనాలయాలకు మాత్రమే కాకుండా విలువైన సంస్కృతి, కళలు, సంగీతం, నాట్యం, హస్తకళలకు ప్రసిద్ధిగాంచింది. మురార్క ఫౌండేషన్‌కు చెందిన విజయ్ దీస్సింగ్ చెప్పిన దాని ప్రకారం, దేశీ పర్యాటకులకే కాకుండా విదేశాలు అమెరికా,



ఫ్రాన్స్, ఇంగ్లాండ్, స్విడ్జర్లాండ్ వంటి దేశాలకు చెందిన పర్యాటకుల కోసం కొన్ని ప్రత్యేకమైన పర్యాటక కార్యక్రమాలను రూపొందించారు. చాలామంది విదేశీయులు గ్రామీణ ప్రాంతాల్లోని స్థానికులతో వారి ఇళ్ళలో బసచేసి అక్కడి జీవన స్థితిగతులను, ఆహారం, సంస్కృతి నిస్వయంగా పరిశీలించడానికి ఆసక్తి చూపుతున్నారని అతను చెప్పాడు. అటువంటి కార్యక్రమాలకు ఒక్కొక్క విదేశీ పర్యాటకుడి నుండి రోజుకు రు.1200 వసూలు చేసి, అందులో రు.800 స్థానిక రైతులకు అందజేసామని, పర్యాటకులకు ఇది పెద్ద ఖర్చు కాదని, అయితే స్థానికులకు కొంత మేర ఆదాయం సమకూరినట్లువుతుందని ఆయన చెప్పాడు.

పంజాబ్‌లో అందరూ ప్రేమించేది వ్యవసాయ పర్యాటకం. బంగారు వన్నె గల ఆవాల పొలాలు వెంట నడవడం, ట్రాక్టర్‌పై ప్రయాణించడం, పశువులు గడ్డిమేయడాన్ని చూసి ఆనందించండం, పచ్చని పొలాల్లో వెన్నతో కూడిన రొట్టెలు తినడం, మజ్జిగ త్రాగడం, భాంగ్ర సాంప్రదాయ నృత్యాలను చూచి ఆనందించడం, స్థానిక హస్తకళ ఫూల్కరి తయారిని చూడడం, స్థానికులు, పంచాయతీ సభ్యులతో ఇష్టాగోష్టి వంటివి అక్కడ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పర్యాటకులు అక్కడి సాంప్రదాయ క్రీడలు కుస్తి పోటీలు, కర్రసాధనం, గాలిపటాలు ఎగురవేయడం వంటి వాటిని తిలకిస్తుంటారు. పిల్లలు సైతం గడ్డిలో దొర్లడం, గొట్టపు బావినీటిలో స్నానం చేయడం వంటి వాటితో ఆనందిస్తుంటారు. అందుకే పలు రాష్ట్రాలు గ్రామీణ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్నాయి. గ్రామీణ పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి 12వ



పంచవర్ష ప్రణాళికలో వ్యూహం :

గ్రామీణ పర్యాటక పథకాల విజయం పరిమితంగానే ఉందని 12వ పంచవర్ష ప్రణాళికలో పర్యాటక రంగంపై ఏర్పాటైన ఒక కార్యాచరణ సంఘం తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. గ్రామీణ పర్యాటక రంగాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి ఒక వ్యూహాన్ని రూపొందించాలని ఆ కార్యచరణ సంఘం సిఫార్సు చేసింది. కేవలం ఒక గ్రామం కాకుండా గ్రామాల సముదాయం ఆధారంగా గ్రామీణ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడంపై దృష్టి సారించేలా వ్యూహాన్ని రూపొందించాలి. గ్రామీణ పర్యాటక రంగంఓ మౌలిక వనరుల విస్తరణ కోసం ఎంపిక చేసే గ్రామాల సముదాయం భౌగోళికంగా దగ్గరగా ఉండాలి కాని ఆ గ్రామాలు దూరంగా ఉండరాదు. దానివల్ల ఎక్కువమంది పర్యాటకులను ఆకర్షించవచ్చు. హస్తకళల విక్రయ కేంద్రాల ఏర్పాటు ద్వారా స్థానిక ఉత్పత్తుల విక్రయ నదుపాయానికి మంచి అవకాశం కలుగుతుంది. దీనివల్ల ఎక్కువ మంది పర్యాటకులను బృందాల వారీగా పెద్ద సంఖ్యలో గ్రామాల సముదాయాలకు సులభంగా తరలించవచ్చు. ఫలితంగా స్థానిక ఉత్పత్తుల వ్యాపార సముదాయాలను పర్యాటకులు సందర్శించడానికి, స్థానిక సాంప్రదాయాలు, జీవన విధానాలను పరిశీలించడానికి, స్థానిక కళలను తిలకించడానికి ఈ విధంగా దోహదపడుతుంది.






# శుభాకాంక్షలు

శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారు
మరియు శ్రీలక్ష్మీనృసింహస్వామి వార్లు
58వ వార్షిక తిరునాళ్ళ మహోత్సవ
**శుభాకాంక్షలతో....**

**సందిరెడ్డి కొండలరావు**
**ఎడిటర్, గుండ్లకమ్మ మాస పత్రిక**

# శ్రీ అంకమ్మతల్లి దేవస్థానం



## బొమ్మనంపాడు, అద్దంకి మండలం, ప్రకాశం జిల్లా.

### అమ్మదయ వుంటే అన్నీ.....

'జన్మానాం నరజన్మదుర్లభం'

అన్ని జన్మలలో మానవ జన్మ వుత్తమమైనది. బిడ్డయొక్క తాపత్రయాలు తీర్చాలి అంటే, ఆ తల్లికే సాధ్యమౌతుంది.

మరి ఆ తల్లి అంటే యెవరు?

అమ్మలగన్నయమ్మ 'ముగ్గురమ్మల మూల పుటమ్మ' ముగ్గురమ్మలు అంటే త్రిశక్తులు. వారే మహా కాళి, మహాలక్ష్మి , మహా సరస్వతులు.

వారిని సృష్టించి నటువంటిది ఆవిడే పరమేశ్వరి, జగజ్జనని, జగన్మాత, పరాశక్తి, పరాత్పరి. సృష్టి, స్థితి లయ కారిణి అయిన ఆదేవియే అమ్మ! అంటే త్రిమూర్తులను సృష్ఠించినది, వారిచేత పూజింపబడేది అయిన అ పరదేవతయే అమ్మ, శ్రీమాత!

ఆమె పాపనాశని, శుభకరీ, సుమంగళీ. బొమ్మనంపాడు గ్రామములో వెలసిన శ్రీ అంకమ్మ తల్లిని దర్శించి శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని అశించుచున్నాము.



శ్రీ & శ్రీమతి యం.పి. వెంకటస్వామి - విజయలక్ష్మి
M.A. I.R.S., (Rtd.)
ధర్మకర్త మరియు చైర్మన్ దేవస్థానం కమిటి



యు.జి.వి. సునీల్ బాబు



# ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

## జాయింట్ కలెక్టర్.... యాకూబ్ నాయక్



జిల్లాలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ పథకాలను పేదలకు అందించేందుకు తన వంతు కృషిచేస్తానని జాయింట్ కలెక్టర్ యాకూబ్ నాయక్ తెలిపారు. శుక్రవారం జెసీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ కలెక్టర్ సూచనలు, సలహాలకు అనుగుణంగా పనిచేసి జిల్లాకు పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా పాటుపడుతానని చెప్పారు. రెవిన్యూతో పాటు పౌరసరఫరాల శాఖపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. రేషన్ షాపుల ద్వారా ఇచ్చే నిత్యావసర వస్తువుల సరఫరా పంపిణీలో అక్రమాలు జరుగకుండా చర్యలు తీసుకుంటానని చెప్పారు. రెవిన్యూ సదస్సుల ద్వారా వచ్చే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. వివిధ సమస్యలపై ప్రజానీకం గ్రీవెన్స్ సెల్‌లో అర్జీలు ఇచ్చేందుకు వస్తుంటారని అన్నారు. ఆ అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెడతానని జేసీ యాకూబ్ నాయక్ తెలిపారు.

**జేసీగా బాధ్యతల స్వీకరణ :**

జాయింట్ కలెక్టర్‌గా యాకూబ్ నాయక్ శుక్రవారం ఉదయం పది గంటలకు బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్ గంగాధర్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు స్థానిక కేశవస్వామి పేటలోని చెన్నకేశవస్వామి ఆలయంలో యాకూబ్‌నాయక్ పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

కలెక్టరేట్‌కు వచ్చిన జె.సి.యాకూబ్ నాయక్‌కు అదనపు జె.సి. గంగాధర్, జిల్లా రెవిన్యూ అధికారి జె.రాధాకృష్ణమూర్తి, కలెక్టరేట్ ఏవో జ్వాలా నరసింహారావు తదితరులు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్లలో పనిచేస్తున్న సూపరింటెండ్లు రాజ్యలక్ష్మి, సుబ్రహ్మణ్యం, రాధయ్య, బి. ఆంజనేయులు, ప్రసాద్‌లు జేసీని కలిసి అభినందించారు. కందుకూరు ఆర్డీవో బాపిరెడ్డి, ఒంగోలు ఆర్డీవో మురళీతో పాటు పలువురు రెవిన్యూ అధికారులు యాకూబ్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఏపీ ఎన్‌జీవో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అబ్దుల్ బషీర్, బండి శ్రీనివాసరావుతో పాటు సంఘ ప్రతినిధులు, ఏపీ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు కేవీఎల్. నరసింహారావు, కార్యదర్శి రాంప్రసాద్, సంఘ ప్రతినిధులు, డీలర్స్ అసోసియేషన్ తరుపున సుబ్బారావుతో ప్రతినిధులు, జిల్లా సర్వే ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.హెరాల్డ్ వోజెన్, కార్యదర్శి యు.భాస్కరరావు, ఆంధ్రప్రదేశ్ స్కూలు ఎడ్యుకేషన్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.స్వాములు, జిల్లా అధ్యక్షుడు జెవి ప్రసాద్, పద్మకుమారి, తదితరులు జేసీని కలిసి అభినందించారు.

**కలెక్టరేట్‌లో సెక్షన్ల పరిశీలన :**

జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం యాకూబ్ నాయక్ కలెక్టరేట్‌లోని రెవిన్యూ సెక్షన్లను పరిశీలించారు. ఆయా సెక్షన్ల సూపరింటెండెంట్లను జిల్లా రెవిన్యూ అధికారి జె.రాధాకృష్ణ మూర్తి జేసీకి పరిచయం చేశారు. అనంతరం రెవిన్యూ రికార్డుల గదిని పరిశీలించి డీఆర్వోను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# జూట్ రైతులకు న్యాయం చేయండి



గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడుతున్న జూట్ రైతులకు న్యాయం చేయాలని జాతీయ విత్తనాభివృద్ధి సంస్థ అధికారులకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ సహాయ మంత్రి దగ్గుబాటి పురంధేశ్వరి కోరారు. పర్చూరు వ్యవసాయమార్కెట్ కమిటీ ఛైర్మన్ పోలూరి శివారెడ్డి ఆధ్వర్యంలో జూట్ రైతులు ఢిల్లీ వెళ్ళి సమస్యను కేంద్ర మంత్రికి వివరించారు. జాతీయ విత్తనాభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) పంకజ్‌కుమార్ ప్రసాద్, డిప్యూటీ జీఎం ఎన్.కె.గుప్తాలతో పురంధేశ్వరి సమావేశం నిర్వహించారు. ప్రకాశం జిల్లాలో గత ఏడాది పండించిన మూడు వేల క్వింటాళ్ళు ్ల, ఈ ఏడాది పండించిన రెండు వేల క్వింటాళ్ళ రైతుల వద్ద నిల్వ ఉన్నట్లు సంస్థ అధికారులకు వివరించారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటాలకు రు.1700లు మాత్రమే ధర ఉన్నందున రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని చెప్పారు. రైతులను ఆదుకునేందుకు జూట్ విత్తనాలు సేకరించాలని మంత్రి సూచించారు. జాతీయ విత్తనాభివృద్ధి సంస్థ ఇప్పటికే నష్టాల్లో ఉన్నందున కొనుగోలు తగ్గించినట్లు జీఎం వివరించారు. పశ్చిమ బెంగాల్‌లోని జూట్ కార్పోరేషన్ ద్వారా అయిన కొనుగోలు జరిగేలా చూడాలని సూచించారు. మేలో జూట్ విత్తనాలు వేసే అవకాశం ఉన్నందున ఇప్పటికిప్పుడు విత్తనాలకోసం సేకరించడం ఎంత వరకు సాధ్యపడుతుందో పరిశీలించాల్సి ఉందని అధికారులు వివరించారు. రైతుల తరుపున మీరు చేస్తున్న సూచనను దృష్టిలో ఉంచుకొని జూట్ కార్పోరేషన్ అధికారులతో చర్చించి రెండు రోజుల్లో ఏ విషయం చెబుతామని విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు చెప్పినట్లు పురంధరేశ్వరి తెలిపారు. గత ఏడాది క్వింటాలు రు.7 వేల చొప్పున జూట్ కార్పోరేషన్ వ్యాపారుల వద్ద కొనుగోలు చేసిందని ప్రస్తుతం తమ వద్ద ఉన్న నిల్వలు తీసుకునేలా చూడాలని రైతులు మంత్రికి విజ్ఞప్తిచేయడంతో కార్పోరేషన్ అధికారులతో మాట్లాడాలని విత్తనాభివృద్ధి సంస్థ అధికారులకు సూచించినట్లు యార్డు ఛైర్మన్ శివారెడ్డి చెప్పారు. పావులూరి వెంకటేశ్వర్లు, భవనం వెంకటరెడ్డి, బోయపాటి సుబ్బారావు ఢిల్లీ వెళ్ళిన వారిలో ఉన్నారు.



# అర్హులైన పేదలందరికి ఇళ్ళ పట్టాలు ఇస్తాం


అర్హులైన పేదలకు ఇంటి నివేశన స్థలాలు అందించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని నాగులపాలెం గ్రామంలో పేదలకు ఇంటి స్థల పట్టాలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థలాల సమస్య తీవ్రంగా ఉందని, అయినా సరే వాటిని అధిగమించి ప్రతి గ్రామంలో అర్హులకు పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పట్టాలు పొందిన వారు ఆ స్థలాల్లో వెంటనే గృహాలు నిర్మించుకోవాలని సూచించారు. మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా పేదలకు అవసరమైన భూమిని సేకరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కె.హరిప్రసాద్, తహశీల్దారు వి. శైలజ, డిప్యూటీ తహశీల్దారు వి.దేవేంద్రనాథం, ఆర్.ఐ.వీరాంజనేయప్రసాద్, వీఆర్వో వై.శ్రీనివాసరావు, నాయకులు అడ్డగడ వెంకట్రావు, పి.రాజారావు, లంకా శివ, కారుమంచి కృష్ణ, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామాలవారీగా సమీక్ష :**

మండలంలోని నాయకులతో ఎమ్మెల్యే డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. గ్రామాలవారీగా నాయకులను పిలిచి ప్రస్తుతం గ్రామంలో ఉన్న సమస్యలు ఏమిటి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిరా కాలనీ, నెహ్రూకాలనీలలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.



# రైతుల రెండు కళ్ళు రైతునేస్తం, పశునేస్తం పత్రికలే!




**రాష్ట్రంలో పలువ్యవసాయ మాస పత్రికలు ఆధునిక వ్యవసాయ సమాచారాన్ని రైతులకు అందించడంలో తమవంతు కృషిచేస్తున్నాయి. ఈనాడు వారి 'అన్నదాత' నుండి వ్యవసాయశాఖ వారి 'పాడి-పంటలు' వరకు అదే బాటలో నడుస్తూ ఆంధ్రావనిని సస్యశ్యామలంచేసే ప్రయత్నంలో శ్రమిస్తున్నాయి. అయితే ఇటీవల కాలంలో 'రైతునేస్తం' వ్యవసాయమాసపత్రిక సంచలనాలకు కేంద్రబిందువయింది. రైతుకోసం రైతునేస్తమంటూ రైతు హృదయాలను కొల్లగొడుతూ 'పిట్టకొంచెం కూత ఘనం'గా మారింది. 8 సంవత్సరాలుగా ప్రచురించబడుతున్నా గత రెండేళ్ళకాలంలో రాష్ట్ర వ్యవసాయరంగ ప్రేమికుల ఆరాధ్య పత్రికగా మారింది. వివరాలలోకి వెళ్తే...**



రైతు నేస్తం, పశు నేస్తం
సంపాదకులు.... **వై. వెంకటేశ్వరరావు**


ప్రస్తుతం పత్రిక నడపడం అంటే నష్టాలు కోసం కష్టపడటం. అటువంటి వ్యవసాయమాసపత్రిక తీసుకురావడమంటే ఆత్మహత్యాసదృశ్యం. ఎటువంటి మార్కెటింగ్ యంత్రాంగం లేకుండా, 'అన్నదాత' లాంటి మేరుపర్వతానికి దీటుగా నిలబడి మనుగడసాగించడం ఓ సాహసం. ఊహకందని విషయం అటువంటి ఊహకందని ఆలోచనను ఆచరణలో సాధ్యమని చూపించాడు ఓ యువ స్వాప్నికుడు. ఒక సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యవసాయ ప్రేమికుడు. అతడే వెంకటేశ్వరరావు. ఈ ప్రస్థానంలో అన్నీ కష్టాలు, నష్టాలే. ఇప్పటికీ రైతుల మాదిరిగా గిట్టుబాటు తెలియదు. లాభం అనేది స్ఫురణకే రాదు. రైతులు ఒక జీవన విధానంగా వ్యవసాయం చేసన్తా సమాజానికి వెల్గులనిస్తున్నారు. ఆ వెలుగులకు నేను సైతం అంటూ వెంకటేశ్వరుడు సాగుతున్నాడు. స్థూలంగా, సూక్ష్మంగా, సంక్షిప్తంగా ఇదే 'రైతు




'రైతునేస్తం' యాజమాన్యం అభ్యుదయ రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ పాత్రికేయులను వార్షికోత్సవం సందర్భంగా సుప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రజ్ఞుడు స్వర్గీ ఈడ్పుగంటి వెంకటసుబ్బారావు (ఐ.వి.సుబ్బారావు) పేరుతో పురస్కారాలు అందిస్తూ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. గత సెప్టెంబరులో 8వ వార్షికోత్సవ సందరర్భంగా జరిగిన వేడుకలలో పెద్దలలో ఒకరైన డా॥ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నమాటలు ఆలోచించదగ్గవి.

కోట్ల వ్యాపారం చేసే రామోజీరావు వ్యవసాయమాసపత్రిక నడవడం ఆశ్చర్యంగాదు. కోట్లరూపాయలు గాదు కదా వేసుకోవటానికి కోటు కూడా లేని వెంకటేశ్వరరావు 'రైతునేస్తం' వ్యవసాయ మాసపత్రికను సజావుగా నడుపుతూ, రైతుల అభిమానం పొందడం నిజమైన విజయం. ఇప్పుడు మరోపత్రిక ప్రారంభించడం అసాధారణ విజయం. మాటలు ఎందుకన్నా, ఇవి మాత్రం అక్షరసత్యాలు.

'రైతు నేస్తం' 8వ వార్షికోత్సవం సందర్భంగా వేంకటేశ్వరరావు మరో సంచనం సృష్టించివ అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తారు. పశుసంవర్ధనం, మత్స్యరంగాలకోసం ప్రత్యేకంగా ఓ కొత్తమాసపత్రికను 'పశునేస్తం' పేరిట దేశంలోనే మొదటిసారిగా ప్రారంభించారు. కేంద్రవాణిజ్యశాఖ సహాయమంత్రి శ్రీమతి దగ్గుబాటి పురంధరేశ్వరి లాంఛనంగా మార్కెట్‌లోకి విడుదల చేశారు.




నేస్తం' వ్యవసాయపత్రిక తీరు.

'రైతునేస్తం' వ్యవసాయమాసపత్రిక మొత్తం రంగులతో ముస్తాబై ఆకర్షణీయంగా, ఆహ్లాదంగా, కంటికి నుదురుగా, మెదడుకు హాయిగా ఉంటూ, మొత్తంగా రైతులకు కావల్సిన సమాచారాన్ని అందిస్తూ అందరి అభిమానం మాటగట్టుకొని వ్యవసాయ రంగ మాసపత్రికగా మారిందనేది వాస్తవం. సంవత్సర చందా కేవలం 200 రూపాయలతో పత్రికను తీసుకొస్తున్నారు. నష్టాలను ఇష్టంగా భరిస్తూ, పత్రిక వ్యయం భారమైనా, ఆనందంగా సమయానికి తీసుకొస్తున్నారు.

స్వర్గీయ రాజశేఖరుడి చేతలమీదుగా పురుడుపోసుకున్నా 'రైతునేస్తం' ఆ రీతిలోనే సాగుతూ, రైతుల కలలనేస్తమయింది.



లాభసాటిగా ఈముపక్షుల పెంపకం



పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయం



కూరగాయల పంట సిరులు మీ ఇంట




సమగ్ర పాడిపరిశ్రమ


ఈ పత్రిక పుట్టక ఓ చరిత్ర. మూడునెలల కాలంలోనే 10 వేలకు పైగా చందాలు రావడం ఓ సంచలనం. 'పశునేస్తం' పత్రిక 'రైతునేస్తం' పత్రికను మరిపించేలా మల్టీకలర్‌లో, ప్రింటింగ్ నైపుణ్యంతో, మంచికాగితం వినియోగిస్తూ కుందనపు బొమ్మలా వెలువరిస్తుండటం విశేషం. నిజంగా ఓ సాహసం.

రైతునేస్తం, పశునేస్తం పేరిట తీసుకొచ్చిన డైరీలు ప్రతి రైతు ఇంట్లో ఉండాలి. అవి రైతన్నలకు పెద్దబాల శిక్షవంటివి. వీటిలో ఇచ్చిన సమాచారం అన్నివిధానలా రోజువారీ వ్యవసాయానికి, పశుపోషణకు ఉపయోగకరం.

ఒకదానివెంట మరొకటి ప్రారంభిస్తూ 'రైతుల నేస్తం' ధ్యేయమంటూ సాగుతున్న వేంకటేశ్వరుడు వ్యవసాయంలో వస్తున్న పలుమార్పులను పల్లెపల్లెకు చేర్చాలనే తపనతో ప్రకృతివ్యవసాయం, ఈము పక్షుల పెంపకం, కూరగాయల పెంపకం, సమగ్రపాడిపరిశ్రమ, మేకలు, గొర్రెలపెంపకం పాఠశాలలో విజయపథాన నడుస్తున్న వారి అనుభవాల సహకారంతో డి.వి.డి.లు రూపొందించారు. రైతుకోసం నేనున్నానంటూ వేంకటేశ్వరుడు చేస్తున్న ప్రయాణం కలకాలం కొనసాగటం అందరి అవసరం.

రైతాంగ ప్రయోజనాల కొరకై సామాజిక బాధ్యతగా వెంకటేశ్వరరావు అనేక కార్యక్రమాలు చేశారు. జల వనరులపై ఏ.బి.కె. ప్రసాద్ రాసిన వ్యాసాలు, సంపాదకీయాలను కూర్చి "నీటి చుక్కలు – రైతుల వెతలు" పేరుతో ప్రత్యేక పుస్తకాన్ని ముద్రించారు. ఇందులో రాష్ట్రంలోని జలయజ్ఞం ప్రాజెక్టుల రిపోర్టులను కూడా సమగ్రంగా అందించారు.






దీని కోసం మనం కూడా మన చేయి అందించాలి. సహకారం తప్పనిసరిగా ఇవ్వాలి. ఉదారంగా చందాలు ఇవ్వాల్సిన అవసరం లేదు. మనస్థాయిలో మనం కేవలం 200 రూపాయలు చెల్లించి 'రైతునేస్తం' పాఠకులమవుదాం. మరో 200 లతో పశు నేస్తాలుగా మారదాం. యంత్రాంగంలేని రైతునేస్తం, పశు నేస్తాలకు మనం స్వచ్ఛందంగా నెట్‌వర్క్‌లో భాగస్వాములమవుదాం. ఒకరికి ఒకరు, మరొకరు అన్నట్లు చందాదారులు కాగలిగితే ఇలాంటి అరుదైన, నాణ్యమైన పత్రికలు మనగల్గుతాయి. ప్రతిరైతుతో పాటు వ్యవసాయం, అనుబంధరంగాలకు సంబంధించిన వారంతా సభ్యులుగా (చందాదారులు) చేరగల్గితే సమాజానికి మేలు చేసిన వారమవుతాం.

ఈ పత్రిక కల్పిస్తున్న వెసులుబాటు ఏమిటంటే... మనం ఏ నెలలో చందాకడితే అప్పటి నుండి 12 నెలలు పత్రికలు పంపిస్తారు. అందుకే వ్యవసాయ కళాశాల విద్యార్థుల నుండి పాఠశాలల అధ్యాపకుల వరకు, వివిధ బ్యాంకుల ఉద్యోగుల నుండి ఆ బ్యాంకుల ఖాతాదారుల వరకు, రైతునంటూ సభ్యులు, పాలకేంద్రాల సభ్యులు, సహకార సంఘాలు ఇది అందరూ మూకుమ్మడిగా చందాదారులు కాగల్గితే రైతునేస్తాలు, పశు నేస్తాలు కలకాలం కొనసాగుతాయి. వాటి అవసరం మనకుంది.

పూర్తి వివరాలకు :
**వై. వెంకటేశ్వరరావు,** సంపాదకులు
'రైతునేస్తం, పశునేస్తం' మాసపత్రికలు
11-6-657, రెడ్ హిల్స్, నాంపల్లి,
హైదరాబాద్ - 500 004 ను సంప్రదించవచ్చు.
సెల్ : 9676797777.



'రైతునేస్తం' 8వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన 'పద్మశ్రీ' డా॥ ఐ.వి. సుబ్బారావు 'రైతునేస్తం' పురస్కారాలు-2012 కార్యక్రమంలో పురస్కార గ్రహీతలు, అతిథులు

# ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు పాఠకుల కోసం....

## ఇంటర్నెట్‌లో గుండ్లకమ్మ

సామాజిక రాజకీయ మాస పత్రిక

"గుండ్లకమ్మ" సామాజిక రాజకీయ మాస పత్రిక
అత్యధిక సర్కులేషన్ కలిగి మల్టీకలర్‌తో
గ్రామీణ ప్రాంతం నుండి వెలువడుతూ
పాఠకుల విశేష ఆదరాభిమానాలు పొందుచున్నది.

## www.gundlakamma.com

క్లిక్ చేయండి.... స్థానిక, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ
వార్తా విశేషాలు ఫోటోలు మీముందు ప్రత్యక్షం.






**సంధిరెడ్డి కొండలరావు**
ఎడిటర్ & పబ్లిషర్.....
అఖిల్ పబ్లికేషన్స్,
**కాకానిపాలెం, అద్దంకి.**
**ప్రకాశంజిల్లా, ఆంధ్రప్రదేశ్.**
**ఫోన్ : 9848559566.**
e-mail :
gundlakamma@yahoo.com
gundlakammas@gmail.com


# భావ విప్లవోద్యమానికి బాటలు వేసిన నాగండ్ల కవిరాజాశ్రమం

కొన్ని గ్రామాలు, ప్రాంతాలు కొన్ని విశిష్టతలు, ప్రత్యేకతలు కారణంగా విశ్వవ్యాప్తం అవుతుంటాయి. ఆ క్రమంలో ప్రకాశం జిల్లా, ఇంకొల్లు మండలం, నాగండ్ల ముందుంది. ఆల్ ఇంగ్లాండ్ షటిల్ ఛాంపియన్ విజేత పుల్లెల గోపీచంద్‌కు జన్మనిచ్చిన గ్రామంగా గుర్తింపు పొందిన నాగండ్ల స్వాతంత్ర్యం రావటానికి నాలుగేళ్ళ ముందే కవిరాజాశ్రమం ద్వారా ప్రక్క రాష్ట్రాలను కూడా ఆకర్షించింది. ఎంతోమంది వివేచనాపరులను, వివేకవంతులకు రూపకల్పన చేసి హేతువాద భావవిప్లవోద్యమానికి నాగండ్ల కవిరాజాశ్రమానికి బాటలు వేసింది. సంకుచిత భావాలకు, అంధవిశ్వాసాలకు దూరంగా మనిషిని విశ్వమానవునిగా, చైతన్య దీపికగా తయారుచేసి అతని భవిష్యత్‌కు అతనినే కర్తను చేయడంలో కవి రాజాశ్రమం విజయం సాధించింది.

**కవిరాజాశ్రమ పూర్వాపరాలు :**

కవిరాజు త్రిపురనేని రచనల ప్రభావంతో నాగండ్లకు చెందిన రావిపూడి వెంకటాద్రి, కోటపాడుకు చెందిన గోరంట్ల రాఘవయ్యలలో 1941లో ప్రారంభమైన హేతువాద ఆలోచనాసరళి 1943 నాటికి కవిరాజాశ్రమంగా రూపుదాల్చింది. 1941 జనవరి 14న నాగండ్ల గ్రామంలో సంక్రాంతి తెప్పోత్సవం సందర్భంగా వెంకటాద్రి కులవ్యవస్థ పోతే తప్ప దేశానికి విముక్తి చేకూరదంటూ చేసిన ప్రసంగం ప్రజలలో ఆలోచనలు రేపాయి. గుంటూరు కళాశాలలో సహాధ్యాయులైన వెంకటాద్రి, రాఘవయ్యలు 1942 డిసెంబర్‌లో తెనాలిలో కవిరాజు త్రిపురనేనిని కలిసి హేతువాద ఆలోచనలకు సంబంధించి ఎన్నో అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. ఆ తర్వాత 20 రోజులకే కవిరాజు కన్నుమూయడంతో ఆయన స్మారక చిహ్నంగా 1943 ఏప్రిల్ 5న కవిరాజాశ్రమం ప్రారంభించారు. హేతువాద ఉద్యమ కార్యకర్తలకు వేదికగా ప్రారంభమైన కవిరాజాశ్రమానికి గ్రామంలోని తల్లిదండ్రులంతా తమ బిడ్డలను చదువు నిమిత్తం పంపటంతో అదొక పాఠశాలగా మారింది. గ్రామంలోని యువకులంతా వెంకటాద్రి నేతృత్వంలో అప్పటికే వున్న ఒక పెద్ద కొష్టానికి తోడు మరో పెద్ద కొష్టాన్ని ఆశ్రమం కోసం నిర్మించారు. కప్పగంతు వెంకటనారాయణను నెలకు 8 రూపాయల వేతనంతో ప్రత్యేకంగా ఉపాధ్యాయుడిగా నియమించారు. తల్లిదండ్రుల నుండి ఎటువంటి ఫీజును వసూలు





**రావిపూడి వెంకటాద్రి**

చేయకుండా పాఠశాల నిర్వహణ వ్యయాన్ని మొత్తం హేతువాద ఉద్యమ మిత్రులే భరించేవారు. ఆ క్రమంలో కవిరాజాశ్రమ పాఠశాలలో బాలబాలికల సంఖ్య నాలుగవ తరగతి వరకు వందల సంఖ్యలో పెరిగింది. దగ్గుబాడుకి చెందిన అన్నం గోవర్ధనరావును నెలకు 22 రూపాయల వేతనంపై హిందీ ఉపాధ్యాయునిగా నియమించారు. ఆశ్రమానికి, ఆశ్రమ పాఠశాలకు ఆర్థికత సమకూర్చుకోవడానికి ఒక వినూత్న పథకాన్ని కవిరాజాశ్రమ నిర్వాహకులు అమలు జరిపారు. గ్రామంలోని ఎరుకల వారిచేత 25 వెదురు బుట్టలు అల్లించి వాటిని నాగండ్ల గ్రామంలోని కొంచెం స్థితిమంతుల గృహాలలో వ్రేలాడగట్టారు. ప్రతిరోజూ అన్నానికి ఎసరుపెట్ట బోయే ముందు ఒక గుప్పెడు ధాన్యాన్ని ఆ బుట్టలో వేయమని కోరారు. అలా వసూలైన ధాన్యాన్ని కిరానా దుకాణంలో విక్రయించి ఆశ్రమ ఖర్చులకు వినియోగించారు. సంవత్సరం తిరిగేసరికి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరగడంతో గ్రామంలోని పెద్ద భవంతులను కూడా ఆశ్రమానికి అనుసంధానం చేశారు. ప్రథమ వార్షికోత్సవానికి ఏటుకూరి వెంకటనరసయ్య, క్రొత్త సత్యనారాయణ, పండిత గోపదేవ్ వంటి ఆనాటి ప్రముఖులను హేతువాద మిత్రులు తొలుత ఆహ్వానించారు. ఆంధ్రపత్రికలో పెరియార్ ఇ.వి. రామస్వామి నాయకర్ గురించిన వార్తను చూసి వెంకటాద్రి ఆయనకొక కార్డు రాశారు. రెండు మూడు రోజులలో తాను కారంచేడులోని జాగర్లమూడి కుప్పస్వామిగారి ఇంటికి వచ్చి తన బృందంతో నాగండ్ల రానున్నట్లు రామస్వామి నాయకర్ టెలిగ్రాం పంపారు. అవి యుద్ధం రోజులు. పెట్రోలు కొరత వలన జాగర్లమూడి కుప్పస్వామి కారు బొగ్గు గ్యాస్ ఇంధనానికి మార్చబడింది. ఆ కారులోనే పెరియార్ బృందాన్ని నాగండ్ల తీసుకొచ్చారు.

### కవిరాజాశ్రమ నిర్వహణను చూసి ఆశ్చర్యపోయిన పెరియార్ రామస్వామి అన్నాదొరై :

జాగర్లమూడి కుప్పస్వామికి చెందిన కారులో నాగండ్ల కవిరాజాశ్రమ వార్షికోత్సవానికి హాజరైన పెరియార్ రామస్వామి, అన్నాదొరై, జనార్ధన్, అమ్మాళ్ తదితర తమిళ ప్రముఖులు నాగండ్లలోని పరిస్థితిని చూసి ముగ్ధులయ్యారు. కవిరాజాశ్రమం వార్షికోత్సవం నాగండ్లలో పండుగ వాతావరణాన్ని తెచ్చింది. ప్రధాన వీధులలో పందిళ్ళను నిర్మించారు. పెరియార్ బృందంకోసం గోరంట్ల వెంకటసుబ్బయ్య ఇంటి వద్ద తాత్కాలిక లెట్రిన్‌లను కూడా ఏర్పాటు చేశారు. కవిరాజాశ్రమంలోని పాఠశాలలోని వందలాది మంది విద్యార్థులలోని హేతువాద ఆలోచనా ధోరణిలకు పెరియార్ బృందం ముగ్ధులయ్యారు. పెరియార్ రామస్వామి తెలుగులో అనర్గళంగా ప్రసంగించి సభికులను ఆశ్చర్యంలో ముంచెత్తారు. అన్నాదొరై ఇంగ్లీషులో చేసిన ప్రసంగాన్ని జనార్ధన్ తెలుగులోకి అనువదించారు. పండిత గోపదేవ్, కొత్త సత్యనారాయణ, ఏటుకూరి వెంకటనరసయ్య, అమ్మాళ్, గోరంట్ల రాఘవయ్య, అనంతరామయ్య తదితరులు హేతువాద ఉద్యమంతో పాటు శాస్త్రీయ దృక్పథంపై కూడా సవివరంగా ప్రసంగించారు. విద్యార్థులు ప్రదర్శించిన శంభూకవాద నాటకం ప్రేక్షకులను ఆలోచింపచేసింది. 1945లో రాడికల్ డెమొక్రటిక్ పార్టీకి కవిరాజాశ్రమం వేదికగా మారింది. నాగండ్ల "రాడికల్

డెమోక్రటిక్ గ్రామం" గా మారింది. నాగండ్ల గ్రామ ప్రభావం పరిసరాలలో గల సూదివారిపాలెం తదితర గ్రామాలపై కూడా పడింది. కవిరాజాశ్రమం సామాజిక సమస్యలతో పాటు రాజకీయ సమస్యలపై కూడా కార్యక్రమాలు చేపట్టింది. 1946 మార్చిలో ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభ ఎన్నికలు వచ్చాయి. 24 సంవత్సరాల వయస్సులో రావిపూడి వెంకటాద్రి రాడికల్ డెమోక్రటిక్ అభ్యర్థిగా "బాపట్ల – ఒంగోలు" నియోజకవర్గానికి ఒంగోలులో నామినేషన్ వేశారు. వాస్తవానికి అప్పట్లో ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థికి 27 సం॥ వయస్సు ఉండాలి. కాని రాడికల్ డెమోక్రటిక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఎన్.హరి వెంకటాద్రి వయస్సును సరిచేసి అభ్యర్థిగా పోటీ చేయడానికి అర్హత సాధించేలా చేశారు. గోరంట్ల రాఘవయ్య పెదనందిపాడుకి చెందిన లావు అంకమ్మ వద్ద 2000 రూపాయలు అప్పుగా తెచ్చి ఎన్నికలలో కరపత్రాలు, ఇతర సరంజామా ఖర్చులకు వాడారు. అవి వయోజన ఓటింగ్ రోజులు కావు. నాగండ్ల, సూదివారిపాలెం రెండు గ్రామాలకు కలిపి 104 ఓట్లు ఉండగా 102 ఓట్లు వెంకటాద్రికి దక్కాయి. కొంతకాలం కవిరాజాశ్రమాన్ని ఆశ్రయించుకొని డెమోక్రటిక్ పార్టీ రాజకీయాలు సాగాయి. కానీ ఆశ్రమానికి సంబంధించినదంతా సిద్ధాంత పోరాటమే. 1946 మే లో డెహ్రాడూన్‌లో యం.యన్.రాయ్ ఆధ్వర్యాన జాతీయ స్థాయిలో జరిగిన అధ్యయన శిబిరానికి నాగండ్ల కవిరాజాశ్రమం ఎంతో స్ఫూర్తినిచ్చింది. కవిరాజాశ్రమం తరుపున పెద్ద సంఖ్యలో హేతువాద మిత్రులు డెహ్రాడూన్ అధ్యయన శిబిరానికి హాజరై వివిధ అంశాలపై ప్రసంగించడమే కాక 'హ్యూమనిస్ట్‌వే' పేర ఆంగ్ల త్రైమాసిక పత్రికలు కూడా ప్రారంభించేలా చేశారు. కవిరాజాశ్రమానికి చెందిన చాలామంది విద్యార్థులు హిందీ రాష్ట్రభాష ప్రవేశిక పరీక్షలలో కృతఘ్నులయ్యారు. వారికోసం బెనారస్ మెట్రిక్ క్లాసులను కూడా ఆశ్రమంలో ప్రారంభించారు. నాగండ్లతో పాటు దాని పరిసర గ్రామాలలో తొలిసారిగా కాలేజి గడప తొక్కిన వారు కవిరాజాశ్రమ విద్యార్థులు కావడం విశేషం. 1948లో డెమోక్రటిక్ పార్టీ రద్దై రాడికల్ హ్యూమనిస్ట్ ఉద్యమంగా మారింది. దీనితో కవిరాజాశ్రమ కార్యకలాపాలలో కూడా మార్పులొచ్చాయి. 1948 అక్టోబర్‌లో సూదివారిపాలెం మిత్రుల ఆహ్వానంపై అక్కడ కవిరాజా ట్యూటోరియల్ ఇన్‌స్టిట్యూట్ వెంకటాద్రి ప్రారంభించారు. కవిరాజాశ్రమ నిర్వహణలో మార్పులు చోటు చేసుకుంటూ వచ్చినా రావిపూడి రచనా వ్యాసంగా 1946లో విశ్వాన్వేషణ, జీవం అంటే ఏమిటి? శాస్త్రం పురాణంలతో ప్రారంభమై ఇప్పటికీ నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి. కవిరాజాశ్రమ ప్రచారం నాగండ్ల – సూదివారిపాలెం గ్రామ ప్రజల భావాలలో మార్పు తెచ్చి ఆలోచనలకు తావిచ్చింది.

> నాగండ్ల నుంచి ఇంకొల్లు ప్రయాణంలో ప్రసిద్ధ పొలిమేర, వీరాంజనేయస్వామి విగ్రహం ఉంది. అక్కడికి చేరేటప్పటికి ప్రతి ప్రయాణికుడు ఆంజనేయస్వామికి ప్రణామం ఆచరించి ముందుకు సాగుతారు. అలా నమస్కరించ కుండా ముందుకు సాగేవారెవరైనా ఉంటే నాగండ్ల గ్రామవాసులుగా అక్కడివారు భావించేవారు. అదే కవిరాజాశ్రమం బలం. కవిరాజాశ్రమం నీడన మాటలు చెప్పినవారు మాటలకే పరిమితం కాలేదు. వారు క్రియాశీలులుగా మారి అప్పటికీ ఇప్పటికీ సంకుచిత భావాలకు, అంధవిశ్వాసాలకు వ్యతిరేకంగా హేతువాద మానవవాద భావాలను ముందుకు తీసుకుపోతూనే ఉన్నారు.

**ఇంకొల్లుకు మారిన మజిలీ :**

1948 తర్వాత కవిరాజాశ్రమ కార్యకలాపాలు క్రమేపీ తగ్గాయి. కాని ఆ ఆశ్రమ స్ఫూర్తితో హేతువాద ఉద్యమం క్రమేపీ ఊపందుకుంది. 1982లో ప్రారంభమైన హేతువాది మాసపత్రిక ప్రచురణ ఇప్పటికి కొనసాగుతూనే ఉంది. 1989లో రావిపూడి భారత హేతువాద సంఘాధ్యక్షపదవి చేపట్టారు. దేశ విదేశాల్లో ఉద్యమవ్యాప్తికి విస్తృతంగా పర్యటించారు. హేతువాద మానవ వాదం భూమికలుగా 80కిపైగా పుస్తకాలను రాసి హేమా పబ్లికేషన్స్ పక్షాలన ప్రచురించారు. ఒక అంశంపై ఈ స్థాయిలో పుస్తకాలు రచించినవారు మరెవ్వరూ లేకపోవడం విశేషం. కవిరాజాశ్రమ వారసత్వం వల్ల ఉత్తేజితులైన ఇంకొల్లు కొంతమంది మిత్రులపై రావిపూడి రచనల ప్రభావం బలంగా పడింది. ఇంకొల్లులో రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ స్థాపించారు. స్థానిక పర్చూరు రోడ్డులో 10 సెంట్లు స్థలంలో 2003లో పదిలక్షల వ్యయంతో సకల సౌకర్యాలతో రూపుదిద్దుకున్న హ్యూమనిస్ట్ సెంటర్ ప్రస్తుతం రాష్ట్ర, దేశస్థాయిలలోనే గాక అంతర్జాతీయ హేతువాద ఉద్యమానికి కూడా పనిచేస్తుంది. మంచి గ్రంథాలయాన్ని హ్యూమనిస్ట్ భవన్‌లో నడుపుతున్నారు. హేతువాది మానసపత్రిక కార్యభారం పంచుకుంటూ హేమా పబ్లికేషన్స్‌ను కూడా రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ ప్రస్తుతం నిర్వహిస్తోంది. అంతర్జాతీయ హ్యూమనిస్ట్ నైతిక సంఘం మహాసభలకు ఈ సెంటర్ వేదిక కావడం గర్వకారణం. జాతీయ, రాష్ట్రస్థాయి మహాసభలను నిర్వహించడమే గాక, ప్రతి సంవత్సరం కనీసం నాలుగు పర్యాయాలు అధ్యయన శిబిరాలు నిర్వహిస్తున్నారు. క్రమం తప్పక ప్రతి సంవత్సరం భారీ ఎత్తున నిర్వహించే వార్షికోత్సవం సందర్భంగా హేతువాద మానవ వాద అంశాలపై విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ కేంద్రంగా హేతువాద ఉద్యమం నిర్వహిస్తున్న పలువురు యువకులు మంచి రచయితలుగా, ఉపన్యాసకులుగా ప్రజలను ఆకర్షిస్తున్నారు. ఏది ఏమైనా ప్రజలలో ముఖ్యంగా యువకులు, విద్యార్థులతో ఎందుకు? ఏమిటి? ఎలా? అంటూ విచక్షణ, వివేచనలను స్వాతంత్ర్యానికి ముందే పెంపొందించిన నాగండ్ల కవిరాజా శ్రమ ప్రస్తుతం రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్‌గా ఇంకొల్లు మజిలీలో ఉంది. కాగా హేతువాద ఉద్యమంలో ఎందరికో స్ఫూర్తి ఇచ్చిన నాగండ్ల కవిరాజాశ్రమం ఒక శాశ్వతమైలురాయిగా చరిత్రలో నిలిచిపోతుందనడంలో అతిశయోక్తి లేదు.

**- వలేటి రఘురామారావు,**
గంగవరం.

# సినిమా

## కొత్త గాసిప్స్ రాయమంటుంది



ఎప్పుడూ సిద్దార్ధ మాల్యాతో ఎఫైర్ గురించే గాసిప్స్ రాస్తారా.. ఇంకేం కొత్త ఆలోచనలు రావడంలేదా...? అంటూ మీడియాపై అసహనం వ్యక్తం చేసింది బాలీవుడ్ సెక్సీ బ్యూటీ దీపికా పదుకొనే.

గతంలో రణ్‌బీర్‌కపూర్‌తో ఎఫైర్ నడిపిన దీపికా పదుకొనే, ఎఫైర్లు నడపడంలో మాస్టర్ డిగ్రీ కొట్టేసిన సంగతి తెల్సిందే.

పూటకొకరితో ఎఫైర్ నడపగలిగే నేర్పరితనం దీపికా పదుకొనే సొంతం... ఆ టాలెంట్‌తోనే సిద్దార్ధ మాల్యా నుంచి ఖరీదైన గిఫ్టుల్ని లాగేస్తోన్న దీపిక, తనపై వచ్చే గాసిప్స్‌ని మాగ్జిమమ్ ఎంజాయ్ చేస్తుందట.

ఎంజాయ్ చేయ్యడమే కాదు. కొత్త గాసిప్స్ రాయాలంటూ మీడియాపై సెటైర్లు వెయడం విశేషం కాక మరేమిటి?

కొత్త గాసిప్స్ అంటే, దీపికా పదుకొనే ప్రెగ్నెంట్ అనో... ఇంకోటనో రాయమనా దీపిక ఉద్దేశ్యమంటూ బాలీవుడ్ మీడియా, దీపికా పదుకొనేకి రిటార్ట్‌లు ఇస్తుండడం కొసమెరుపు.

అవును మరి. దీపికా పదుకొనేకి అన్నీ తెలివితేటలుంటే... ఆమెకు రిటార్ట్‌లివ్వడం మీడియాకి పెద్ద విషయమా... ఏంటి?

---



## తాప్సీకి దాసరి బొకే

చిత్ర పరిశ్రమలో జరిగిన కార్మికుల సమ్మెకి కారణం దాసరేనని నిర్మాత యలమంచి రవిచంద్ తీవ్ర ఆరోపణలు చేయగా, దాసరి మాత్రం ఎలాంటి స్పందన లేకుండా సైలెంట్ అయిపోయారు. ఆయన మౌనం ఆరోపణలకి అంగీకారమో లేక రవిచంద్ తన స్థాయి వ్యక్తి కాదనే భావనో తెలీలేదు.

ఇదిలావుంటే దాసరి తన తదుపరి చిత్రానికి కథ సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు. హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమా తీయాలనేది దాసరి నారాయణరావు ప్లాన్ అని తెలుస్తోంది. ఇందుకోసం ఆయన పలువురు హీరోయిన్లని కూడా సంప్రదించారట. ఫైనల్‌గా దాసరి సినిమాలో నటించే కొత్త రాములమ్మ ఎవరనేది వేచి చూడాల్సిందే.

ఇకపోతే మిస్టర్ పర్‌ఫెక్ట్ సినిమాలో సొంతంగా డబ్బింగ్ చెప్పినందుకు మెచ్చుకొని తాప్సీకి దాసరి పూలబొకే పంపించారట. ఆమె ఆనందంతో ఉక్కిరిబిక్కిరవుతోంది. ఇంతకీ దాసరి బొకే వెనుక కేవలం ప్రశంస మాత్రమే ఉందా లేక ఆయన తీయబోయే సినిమాకి సంబంధించిన ప్రణాళిక కూడా తోడయిందా? వెయిట్ అండ్ సీ!



# హీటెక్కుతున్న తమన్నా

కెరీర్ బిగినింగ్‌లో చాలా కూల్‌గా కనిపించిన తమన్నా రానురాను రాటుదేలింది. టాప్‌కి చేరుకోవాలంటే కొన్ని విషయాల్లో పట్టు విడుపులు ఉండాలని గ్రహించింది. ఆ కిటుకులన్నీ అమల్లో పెట్టి తమిళంలో నంబర్‌వన్ హీరోయిన్‌గా ఎదిగింది. అదే సమయంలో తెలుగు సినీ పరిశ్రమ దృష్టిని కూడా ఆకట్టుకుంది.

తమన్నా అంటే హ్యాపీడేస్, కొంచెం ఇష్టం కొంచెం కష్టం తరహా పాత్రలకే సూటవుతుందని అనుకున్నవారికి ఆమె రీసెంట్ చేసిన తమిళ మాస్ మసాలా సినిమాలతో అనుమానాలు తొలిగిపోయాయి. ఆమెలో ఈ యాంగిల్ కూడా ఉందనే సంగతి అర్థమయింది. సిరుత్తై, తిల్లాలంగిడి, పయ్యా సినిమాల్లో తమన్నా గ్లామర్ షో ఇప్పుడు మరింత ముదిరింది.

వెంగై అనే తమిళ చిత్రంలో ధనుష్ నరసన తమన్నా తనదైన శైలిలో అందాలు ఆరబోసింది. ఇలియినా నుంచి నేర్చుకుందో ఏమో కానీ జఘన భాగాన్ని వీలయినంత ఎక్స్‌పోజ్ చేస్తూ మార్కులు కొట్టేస్తోంది. తెలుగులో వరుసగా సినిమాలు సైన్ చేస్తున్న తమన్నా ముందు ముందు ఇంకెంత హీటెక్కుతుందో, ఎంతగా హీటెక్కిస్తుందో?

# జెనీలియాకు చిర్రెత్తుకొచ్చింది



ఈ మధ్య సెక్సీభామలు పబ్లిక్‌లోకి వెళ్లడం... వారిపై ఆకతాయిలు అక్కడా ఇక్కడా చేతులు వేస్తుండడం సర్వసాధారణమైపోయింది. కొన్ని సందర్భాలలో అలాంటి ఆకతాయిలపై సెక్సీభామలు చెయ్యిచేసుకుంటున్న దాఖలాలు కన్పిస్తున్నాయి. తాజాగా, హీరోయిన్ జెనీలియాకి ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో చేదు అనుభవం ఎదురయ్యింది.

హైదరాబాద్‌లో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హాజరైన జెనీలియాని ఆకతాయిలు చుట్టుముట్టారు. ఇంకేముంది.. అక్కడా ఇక్కడా చేతులు వేయడంతో ఆగ్రహించిన జెనీలియా, నిర్వాహకుల్ని పిలిచి చీవాట్లు పెట్టేసింది.

అయితే, తెరవెనుక వ్యవహారం ఇంకోలా వుంది. సెక్యూరిటీ టైట్ చేస్తే పబ్లిసిటీ వుండదన్న కోణంలో తూతూ మంత్రం పబ్లిసిటీతో నిర్వాహకులు సరిపెట్టుండడం.. ఇవన్నీ తెలిసీ హీరోయిన్లు ఓవరాక్షన్ చేస్తుండడం కామనేనట.

అందునా, జెనీలియా వుండీ లేనట్టుండే ట్రాన్సపరెంట్ శారీలో కన్పించడంతో కుర్రకారుకి మతిపోవడం.. జెనీలియాపై చెయ్యి వేయడం జరిగిపోయాయి.

# పునర్విశంఖుస్థాపన

- గంటా సాయిబాబా
వాస్తు పరిశోధకులు, సిద్ధాంతి,
సెల్ : 9848340130

పునర్విశంఖుస్థాపన అనగా ఇదివరలో శంఖుస్థాపనచేసి దాని ఆయుర్ధాయము పోయిన తర్వాత మరలా చేయునది పునర్విశంఖుస్థాపన అందురు.



ఒక పాత గృహమునకు అనగా ఆయుర్ధాయము చెల్లిన గృహములకు 40, 50, 60, 70 సంll ల వరకు వాడిన గృహములకు, లేనిచో శంఖుస్థాపన చేసి ఆగిపోయిన గృహములకు లెంటల్ లెవల్, పిల్లర్స్, స్లాబులు వరకు ఆగిపోయిన గృహములకు ఈ పునర్విశంఖుస్థాపన చేయించి మరలా మొదలుపెట్టవలయును.

1. పాత గృహములు, షాపులు, మిల్లులు మొదలగునవి.
2. శంఖుస్థాపన లేకుండా కట్టిన గృహములకు, షాపులకు, మిల్లులకు మొదలగువానికి.
3. అపార్ట్‌మెంట్స్ కొత్తవి, పాతవి అనగా మొత్తం అపార్ట్‌మెంట్‌కు ఈశాన్య మూల శంఖుస్థాపన చేసి ఉంటారు కాబట్టి మనము తీసుకొన్న అపార్ట్‌మెంట్ (పోర్షన్) ఈశాన్య మూల 2 అంగుళములు 6×6 అంగుళములు గాడి కొట్టించి గదికి ఉత్తరం, తూర్పు గోడకు గాని ఈశాన్య భాగం వచ్చులాగా గోడను తొలిచి ఈ యంత్రములు 5×5 అంగుళములు ఆ గోడలో భిగించిన యెడల ఆ యొక్క పోర్షన్‌కు శంఖుస్థాపన పవర్ వచ్చును.

**అసలు పునర్విశంఖుస్థాపన ఎందుకు చేయాలి?**

మనము నివసించు గృహముకాని, షాపులు కానీ, మిల్లులు కాని ఈ క్రింది విధముగా ఉన్నచో పునర్విశంఖుస్థాపన తప్పక చేయించవలయును. నివసించు గృహములో అనారోగ్యములు, దీర్ఘకాలిక రోగములు, ధననష్టములు, అకాల మృత్యువులు, శత్రువర్గము పెరుగుట, అపనిందలు పడుట, వ్యాపార నష్టములు, దివాలా తీయుట, సంతాన నష్టములు, కోర్టులు మనము మంచిగా ప్రవర్తించిననూ ఇతరులు మనలను విరోధులుగా భావించి కోర్టులకు పోలీస్ స్టేషన్‌లకు తిప్పుట, మనము ఏ వ్యాపారము చేసిననూ నష్టములు వచ్చుట జరుగుచున్న యెడల వాస్తు సిద్ధాంతికి చూపించి నివారణకు ప్రయత్నములు చేయవలయును. అలా లేనిపక్షములో తప్పక పునర్వి శంఖుస్థాపన చేయించవలయును. ఈ బాధలు పాత గృహములకే కాదు. మనము శంఖుస్థాపన చేసినది మొదలు ఆ గృహము పూర్తి అయినంతవరకు ఏ విధమైన ఆటంకులు కలగనిచో ఏమీ లేదు. గృహము పూర్తి అయిన తరువాత చిన్న చిన్న సమస్యల వల్ల కూడా ఏమీ లేదు. గృహము పూర్తి అయిన తర్వాత వాస్తు దోషములు ఉన్నవి అని తెలిసి కొంత భాగంకానీ, గోడలు గదులు పగలకొట్టి మరలా కట్టుచున్నారు. అలా చేస్తే దానిలో కొంతశక్తి నశించును కావున దానికి పునర్విశంఖుస్థాపన చేయించవలయును. ఆ గృహములో గృహ ప్రవేశము చేసిననూ, చేయకపోయినను దానిలో కొంతశక్తి పోతుంది కావున మరలా పునర్విశంఖుస్థాపన చేయవలయును.

అలాగే పాతగృహములు మార్పులు చేసినప్పుడు పునర్విశంఖుస్థాపన చేసి ఆ గృహమందు చేరవలయును. కొందరు గృహమును కొని రంగులు వేసి దానిలో గృహ ప్రవేశము చేయుచున్నారు. అది కూడా తప్పు. గృహము కట్టిన యజమాని అమ్ముచున్నాడు. అంటే దానిలో కొంతవాస్తు దోషము ఉన్నట్లే. కావున గృహమును కొని వారి గోత్రనామములతో మరలా పునర్విశంఖుస్థాపన చేసిన యెడల మంచి జరుగును. లేనిచో వారిలాగా బాధలు పడి మనము కూడా అమ్మవలసి రావచ్చును. లేక అనేక కష్టములు కలుగవచ్చును. పునర్విశంఖుస్థాపనకు మూడు యంత్రములు కావలయును.

**1. మత్స్య యంత్రము :** ఇది వాస్తు దోషములు తొలగించి గృహము యొక్క ఆయుర్ధాయమును పెంచును.

**2.శ్రీకూర్మయంత్రము :** ఇది నీటి యొక్క పారుదల దోషములను, అనారోగ్యములు నుండి రక్షించును.

**3. కుబేర యంత్రము :** ఇది ధనహాని నుండి రక్షించుటయే గాక అది అనవసరమైన ఖర్చులు నివారించును. సౌభాగ్యములు, ధనలాభములు కలుగజేయును.

పై యంత్రములను 5×5 అంగుళములు రాగి రేకుపై చెక్కి యంత్రములకు కస్తూరి, గోరోజనము, జవ్వాది, సింధూరం, కుంకుమ పువ్వు మొదలగు సుగంధద్రవ్యములతో లేపనము చేసి పాలు, కొబ్బరినీళ్ళతో సుద్దిచేసి గృహ యజమాని యొక్క గోత్ర నామములతో ప్రాణ ప్రతిష్టచేసి గృహము యొక్క యజమాని నామ నక్షత్రమున శుభలగ్నము నందు పునర్విశంఖుస్థాపన చేయవలయును.

పైన చెప్పిన పునర్శింఖుస్థాపన విధానము ఖర్చుతో నియమనిష్టలతో కూడియున్నది. కావున మంచి పండితులను, సిద్ధాంతులను సంప్రదించి పునర్విశంఖుస్థాపన చేయించిన యెడల మరలా ఆ గృహములు, మిల్లులు, షాపులు, అపార్ట్‌మెంటు ప్లాట్స్ మొదలగు వానికి శుభములు. ధనదాన్య భోగభాగ్యములు ఆయుః ఆరోగ్యములు కలుగును. ఆయుర్ధాయము పెరుగును.